వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 104 విశాఖపట్నం, 31 జనవరి 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

## సింహంలా మీ బిడ్డ ఒక్కడే : సీఎం



ఏపీలో పొత్తులపై సీఎం జగన్ గర్జించారు. తనకు వ్యతిరేకంగా పార్టీలు పొత్తులతో కలుస్తున్న తీరును ఎండగట్టారు. తనకు ఎవరితో పొత్తులు ఉండవని స్పష్టం చేసారు. తాను నమ్ముకున్నది ఆ దేవుడిని..ప్రజలనే అని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో తోడేళ్లు అన్ని కలిసి వస్తున్నాయని..మీ బిడ్డ సంహం లాగా ఒక్కడే పోరాటం చేస్తాడని చెప్పారు. తనకు మీడియా..దత్త పుత్రుల మద్దతు లేదన్నారు. తన పాలనలో జరుగుతున్న సంక్షేమం గతంలో సీఎంగా ఉన్న ముసలాయన పాలనలో ఎందుకు జరగలేదని నిలదీసారు. వచ్చే ఎన్నికల్లో మాట మీద నిలబడే మీ బిడ్డ ఒక వైపు..వెన్నుపోట్లు పొడిచే వాళ్లు మరోవైపు ఉన్నారని చెప్పుకొచ్చారు. తాను భయపడనని..తనకు ప్రజల మీద నమ్మకం ఉందంటూ ముఖ్యమంత్రి జగన్ పొత్తుల పైన కీలక వ్యాఖ్యలు చేసారు.

నేను నమ్ముకుంది వారినే..నా ధైర్యం అదే ముఖ్యమంత్రి జగన్ వినుకొండ పర్యటనలో భాగంగా జగనన్న చేదోడు మూడో విడత నిధులు విడుదల చేసారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి చెప్పుకొచ్చారు. రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం 11.04 శాతం గ్రోత్ రేటుతో పరిగెత్తుతుందని వివరించారు. కరోనా సమయంలోనూ..ఇప్పుడూ ఎప్పుడూ పేదలకు ప్రభుత్వం అండగా నిలిచిందని చెప్పుకొచ్చారు. గతంలో ముసలాయన ప్రభుత్వంలో ఈ రకంగా పేదలకు మేలు చేసే కార్యక్రమాలు ఎందుకు జరగలేదని నిలదీసారు. అప్పుడు ఇదే రాష్ట్రం..ఇదే బడ్జెట్ అని చెప్పారు. కానీ, ప్రతీ వర్గాన్ని నాడు మోసం చేసారని వివరించారు. గతంలో ఉన్నది గజ దొంగల ప్రభుత్వమని చెప్పారు. తనకు వారిలాగా మీడియా..దత్తపుత్రుడు మద్దతు లేదని..తాను నమ్ముకున్నది దేవుడి దయ..ప్రజల ఆశీస్సులు నమ్ముకున్నానని అదే తన ధైర్యమని జగన్ స్పష్టం చేసారు.

తోడేళ్లు కలిసి వస్తున్నాయి..సింహాలా ఎదుర్కొంటా రాష్ట్రంలో పేదల ప్రభుత్వానికి వ్యతిరేకంగా పొత్తులతో తోడేళ్లు అన్నీ కలిసి వస్తున్నాయని జగన్ వ్యాఖ్యానించారు. తాను సింహం లాగా సింగిల్ గానే పోరాటం చేస్తానని స్పష్టం చేసారు. వెన్నుపోటు దారులకు .. మీ బిడ్డకు యుద్ధం జరుగుతోందని చెప్పారు. ప్రతీ విషయంలోనూ మోసం చేసే వాళ్ల పాలన కావాలా..మాట ఇస్తే అమలు చేసే మీ బిడ్డ ప్రభుత్వం కావాలా అని సీఎం ప్రశ్నించారు. దోపిడి దొంగల పాలన కావాలా .. లంచాలు వివక్ష లేని అవీనితి రహిత పాలన కావాలని అంటూ సభకు హజరైన వారిని ముఖ్యమంత్రి అడిగారు. తాను నమ్ముకున్నది తన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, నిరుపేదలని స్పష్టం చేసారు. వచ్చే ఎన్నికలు కులాల యుద్ధం కాదని..క్లాస్ వార్ అని

(మిగతా 2లో)

## భారతీయ విద్యావిధానం మార్పులకు అవకాశం కల్పిస్తోంది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతీయ విద్యావిధానం మార్పులు అవకాశం ఇస్తోందని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ అద్యక్షుడు ఆచార్య సురంజన్ దాస్ అన్నారు.సోమవారం ఏయూ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్ సాధించే ప్రక్రియలో ఉన్నత విద్య, పరిశోధనలు కీలకంగా నిలుస్తాయన్నారు. వీటిని ప్రధానంగా చేసుకుని ఏఐయూ సదస్సును నిర్వహిస్తోందన్నారు. దేశ అభ్యున్నతికి ఉపయుక్తంగా తీసుకోవాల్సిన చర్యలు, అవలంభించాల్సిన విధానాలపై ఏఐయూ ఒక నివేదికను సిద్ధం చేసి ప్రతీ సంవత్సరం అందించడం జరుగుతుందన్నారు.



ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూ వేదికగా దశాబ్ధాల తరువాత సౌత్ జోన్ విశ్వవిద్యాలయాల సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 31, ఫిబ్రవరి 1వ తేదీలలో ఏయూ వేదికగా రెండు రోజుల సదస్సును 'రీసెర్చ్- ఎక్సలెన్స్ ఫర్ ట్రాన్ఫర్మేటివ్ హయ్యర్ ఎడ్యుకేషన్' అంశంపై సదస్సును నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర గవర్నర్ బిశ్వ బూషన్ హరి చందన్ ముఖ్య అతిధిగా హాజరై సదస్సును ప్రారంభిస్తారన్నారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఉదయం 11.30 గంటలకు గవర్నర్ సదస్సును ప్రారంభిస్తారన్నారు. ప్రారంభ సదస్సు మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతుందన్నారు. అనంతరం ఏయూలో ఉన్న ఐఐఎం విశాఖపట్నం సమావేశ మందిరలో సెషన్స్ నిర్వహిస్తామన్నారు. సదస్సులో భాగంగా నాలుగు అంశాలపై సెషన్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. సదస్సుకు సౌత్‌జోన్‌కు చెందిన 140 మంది విశ్వవిద్యాలయాల ఉపకులపతులు హాజరవుతున్నారన్నారు. బుధవారం మధ్యాహ్నం ముంగింపు వేడుకలు ఏయూ సెనేట్ మందిరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సులో భాగంగా చర్చించిన అంశాల సమగ్ర నివేదికను ఏఐయూకు అందిచడం జరుగుతుందన్నారు. దీనిని ఏఐయూ జాతీయ స్థాయిలో నిర్వహించే వార్షిక సమ్మేళనంలో ప్రతిపాదనలు స్వీకరిస్తామన్నారు.

ఏఐయూ సెక్రటరీ జనరల్ డాక్టర్ పంకజ్ మిట్టల్ మాట్లాడుతూ 98 సంవత్సరాలుగా ఏఐయూ సేవలు అందిస్తోందన్నారు. ఏయూ పూర్వ వీసీ ఆచార్య ఆర్.రాధాకృష్ణ ఏఐయూ అద్యక్షునిగా పనిచేసారన్నారు. బోధన, పరిశోధన, క్రీడా సంబంధ కార్యక్రమాలను ఏఐయూ నిర్వహిస్తోందన్నారు. ప్రతీ సంవత్సరం ఐదు జోనల్ సదస్సులు, ఒక వార్షిక సదస్సును నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉన్నత విద్యను ఆత్మనిర్భర్ భారత్‌కు ఉపయుక్తంగా మార్పు చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. రెండు రోజుల సౌత్ జోన్ ఉపకులపతుల సదస్సుకు అండమాన్ నికోబార్, కర్ణాటక, కేరళ, లక్ష్యదీప్, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల నుంచి విశ్వవిద్యాలయాల ఉపకులపతులు సదస్సులో పాల్గొనడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో ఏఐయూ ఉపాధ్యక్షుడు డాక్టర్ శర్మ, ఏఐయూ సమన్వయకర్త డాక్టర్ ఎస్.రమాదేవి, ఏయూ సమన్వయకర్త డాక్టర్ కె.రాంజీ తదితరులు ప్రసంగించారు.

**డిజిటల్ తాళపత్రాలు అందుబాటులోకి తీసుకువస్తున్నాము....**

ఆంధ్రవిశ్వవిద్యాలయం వద్ద దశాబ్ధాలుగా 1109 మంది అందించిన 2.62 లక్షల పురాతన తాళపత్రాలు ఉన్నాయని ఏయూవీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ప్రత్యేక సాంకేతికత ఉపకణాలతో 2.16 లక్షల తాళపత్రాలను డిజిటలైజేషన్ చేసామన్నారు. వీటిని మంగళవారం రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషన్ హరిచందన్ చేతుల మీదుగా జనబాహుళ్యంలోనికి ఉంచడం జరుగుతుందన్నారు. తద్వారా సంస్కృతం, తెలుగు, తమిళం, మళయాలం, కన్నడం, బెంగాలీ, ఒరియా భాషల్లో ఉన్న ఈ తాళపత్రాల జ్ఞానం అన్ని విశ్వవిద్యాలయాలు వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. తద్వారా స్థానిక భాషలో ఈ జ్ఞానాన్ని పొందడం, భవిష్యత్ తరాలకు ఉపయుక్తగా మలచడం సాధ్యపడుతుందన్నారు.

## విశాఖ శారదా పీఠంలో వేద పోషణ అభినందనీయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హర్యానా గవర్నరు బండారు దత్తాత్రేయ సోమవారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. పీఠం వార్షికోత్సవాల్లో పాల్గొని రాజశ్యామల యాగానికి హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం టీటీడీ నిర్వహణలోని శ్రీనివాస చతుర్వేద హవనం, సచ్చిదానంద విద్వత్ సభ నిర్వహణలో జరుగుతున్న శాస్త్ర, శ్రౌత సభలకు హాజరయ్యారు. పండిత ప్రముఖులు ఇచ్చిన ధర్మ సందేశాలను ఆసక్తిగా విన్నారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి, స్వాత్మానందేంద్ర స్వాముల ఆశీస్సులు అందుకున్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వేద పోషణ కోసం విశాఖ శారదాపీఠం శ్రమిస్తున్న తీరు

(మిగతా 2లో)

## సుస్థిర అభివృద్ధి సాధించడానికి గల అవకాశాలను జర్మనీ ప్రతినిధి బృందంతో భూపేందర్ యాదవ్ భేటీ



**విజయవాడ, (పీఐబీ):** కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి భూపేందర్ యాదవ్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ రోజు న్యూఢిల్లీలో జర్మన్ ఫెడరల్ పార్లమెంట్ (బుండేస్టాగ్) నుంచి రాల్ఫ్ బ్రింకాస్ అధ్యక్షతన ఏర్పాటైన జర్మన్-ఇండియన్ పార్లమెంటరీ గ్రూప్ జర్మనీ ప్రతినిధి బృందంతో ద్వైపాక్షిక చర్చలు జరిపింది.

సుస్థిర అభివృద్ధి సాధించడానికి గల అవకాశాలు, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి, ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వల్ల ఎదురవుతున్న సమస్యల పరిష్కారం, అటవీ నిర్వహణ, వాతావరణ సమతుల్యత లాంటి ప్రధాన అంశాలపై రెండు బృందాల మధ్య చర్చలు జరిగాయని శ్రీ యాదవ్ తెలిపారు. వాతావరణ మార్పుల వల్ల అడవులపై పడుతున్న ప్రభావం, పర్యావరణం, వాతావరణ అంశాలపై ఆఫ్రికా దేశాల మధ్య త్రైపాక్షిక సహకారం, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం లాంటి అంశాలను జర్మనీ బృందం ప్రస్తావించింది. ఈ అంశాల్లో రెండు దేశాల కలిసి పనిచేసి ద్వైపాక్షిక సహకారాన్ని ఏ మేరకు అభివృద్ధి చేయవచ్చు అన్న అంశాన్ని జర్మనీ ప్రతినిధి బృందం లేవనెత్తింది.

జర్మనీ ప్రతినిధి బృందం అడిగిన ప్రశ్నలకు యాదవ్ సమాధానమిస్తూ ప్రధానమంత్రి ప్రారంభించిన మిషన్ లైఫ్ ప్రాధాన్యాన్ని వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్మూలించడానికి నిర్మూలనకు భారతదేశం తీసుకుంటున్న చర్యలు, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం, అంతరించిపోతున్న జాతులు, అడవుల పరిరక్షణ, అటవీ సర్వే, వ్యవసాయ అడవుల పెంపకం తదితర రంగాల్లో భారతదేశం అమలు చేస్తున్న కార్యక్రమాలను జర్మనీ ప్రతినిధి బృందానికి శ్రీ యాదవ్ వివరించారు.

సాంకేతిక పరిజ్ఞానం, జల వనరులు, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి, అటవీ రంగాల్లో ద్వైపాక్షిక సహకారం ద్వారా జర్మనీ అందిస్తున్న సహకారానికి శ్రీ యాదవ్ గుర్తించి ధన్యవాదాలు తెలిపారు.

ఆఫ్రికా దేశాలతో త్రైపాక్షిక సహకారంపై జర్మనీ ప్రతినిధి వర్గం లేవనెత్తిన సందేహానికి సమాధానం ఇచ్చిన మంత్రి ఇంధన మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఆఫ్రికా లో వివిధ ప్రాజెక్టులు చేపట్టిందని పేర్కొన్నారు. అయితే, పర్యావరణం, వాతావరణంపై ఆఫ్రికాలో ఏదైనా

(మిగతా 2లో)

## భారీ స్థాయిలో పందులు నిర్మూలన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పరిశుభ్రతకు విఘాతం కలిగిస్తున్న పందుల నిర్మూలనకు జివిఎంసి కమిషనర్ పి. రాజా బాబు ఆదేశాలమేరకు నగరంలో భారీస్థాయిలో పందులు కాల్చివేతతో పాటూ నగరం నుండి తరలింపు కార్యక్రమం చేపట్టడం జరిగందని సిటీ వెటర్నరి అధికారి డాక్టర్ కిషోర్ తెలిపారు. పెంపకం దారులను పలుమార్లు హెచ్చరించినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు కనిపించటం లేదని, అందుకు కఠిన చర్యలు చేపట్టామని తెలిపారు. సోమవారం నగరంలో గాజువాక, జ్ఞానపురం, మధురవాడ తదితర ప్రాంతాలలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల సహకారంతో సుమారు 621 వరకు పందులను పులివెందుల జంగారెడ్డి గూడెం నుండి వచ్చిన 8 టీం ల ద్వారా పట్టించి ఇతర రాష్ట్రాలకు తరలించామని, అలాగే 252 పందులను కాల్చి చంపడం జరిగిందని తెలిపారు. జి-20 సదస్సు మార్చి నెలలో జరుగుతున్న దృష్ట్యా నగరం

(మిగతా 2లో)

## వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పునరుద్ఘాటించారు. అనకాపల్లిలోని ఎన్టీఆర్ వైద్యాలయం అభివృద్ధి సొసైటీ సమావేశం సోమవారం జరిగింది. అలాగే సుమారు 30 లక్షల రూపాయలతో ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన హైడెన్సిటీ వార్డును, 92 లక్షలు రూపాయలతో ఏర్పాటుచేసిన నవజాత శిశువుల వార్డును మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఆసుపత్రి వర్గాలకు పరిచయం చేసే కార్యక్రమం కూడా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అమర్నాథ్ మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రుల్లో పోస్టులన్నీ భర్తీ కావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్య శాఖను ఆదేశించారని, ఇందులో భాగంగా అనకాపల్లి ఆసుపత్రిలో 90 శాతానికి పైగా పోస్టులను భర్తీ చేశామని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య శాఖలో ఇప్పటికే సుమారు 26 వేల మందిని భర్తీ చేశారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రమాదాలు కూడా తరచూ చోటు చేసుకుంటున్నయని ఆయన అన్నారు. ఇందుకోసం అనకాపల్లి ఆసుపత్రిలో నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో బర్న్ వార్డ్ ఏర్పాటు చేసేందుకు లారస్ సంస్థ ముందుకు వచ్చిందని, ఆసుపత్రి అధికారులు లారెన్స్ యాజమాన్యంతో వెంటనే సంప్రదింపులు జరిపి వీలైనంత త్వరగా ఈ వార్డు నిర్మాణం పూర్తి చేయాలని మంత్రి అమర్నాథ్ సూచించారు. అలాగే ప్రభుత్వం ఈ బర్న్ వార్డులో ప్రభుత్వం సిబ్బందిని నియమించేంతవరకు లారస్ యాజమాన్యమే తమ సిబ్బందితో కార్యకలాపాలు కొనసాగిస్తుందని అమర్నాథ్ చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ, డాక్టర్లు, వైద్య సిబ్బంది కలిసి రోగులకు మరింత వైద్య సదుపాయాన్ని అందించాలని అమర్నాథ్ కోరారు. అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ మాట్లాడుతూ జాతీయస్థాయి సాంకేతికతతో కూడిన వైద్య పరికరాలు, నిష్ణాతులైన వైద్యులు అనకాపల్లి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని,




కే.జి.హెచ్ కు దీటుగా అనకాపల్లి ఆసుపత్రి వైద్య సేవలు అందిస్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదని అన్నారు.

ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులుగా డాక్టర్ రామ్మూర్తి, పొలమరశెట్టి మురళి, రత్నకుమారి, మున్నూరు శ్రీనివాసరావు నియమితులయ్యారు.. వీరిని మంత్రి అమర్నాథ్ ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఎంహెచ్ఓ హేమంత్ కుమార్, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రావణ్ కుమార్, అనకాపల్లి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, కలగా లక్ష్మిగున్నయనాయుడు, మళ్ళ బుల్లిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు,జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ బీసెట్టి వరహా సత్యవతి, అనకాపల్లి

(మిగతా 2లో)

## స్పందన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలో పెండింగ్ లో ఉండకూడదు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె.యస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన ప్రజల్లో బలమైన నమ్మకాన్ని కలిగేలా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. ఆయా శాఖల్లో తమ కింది స్థాయి అధికారుల వద్ద పెండింగ్ లో ఉన్న అర్జీలను పరిశీలించి బియాండ్ ఎస్ఎల్ఎలోకి ఏ ఒక్క అర్జీ వెళ్లకుండా వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు.పిటీషనర్లకు



సమాధానం ఇచ్చే ముందు ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ తిరిగి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. రీఓపెన్ పిటీషన్లు ఎందుకు వస్తున్నాయో చూసుకొని ,పరిష్కారంలో ఎటువంటి అశ్రద్ధ వహించరాదన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులందరూ ముఖ ఆధారిత హాజరు యాప్ నందు తమ వివరాలు నమోదు చేసుకొని, ప్రతి రోజు తప్పకుండా ఆ యాప్ నందు హాజరు వేయాలన్నారు. ప్రతి శాఖ విభాగాధిపతులు ఉద్యోగుల యొక్క

(మిగతా 2లో)

# (మొదటి పేజీ తరువాయిలు)

## సింహంలా మీ బిడ్డ ఒక్కడే : సీఎం

తేల్చి చెప్పారు. పెత్తందార్లు- పేదల మధ్య జరిగే యుద్ధం గా అభివర్ణించారు. తాను ఎవరినీ నమ్ముకోలేదని..తాను నమ్ముకుంది ప్రజలనే అని సీఎం జగన్ చెప్పుకొచ్చారు. ప్రతీ ఒక్కరికీ మేలు చేయాలనే తపనతో బీ బిడ్డ ప్రభుత్వం పాలన చేస్తోందని వెల్లడించారు.

కొద్ది రోజుల క్రితం వరకు టీడీపీ అధినేత చంద్రబాబు ను సీఎం జగన్ ఆ పెద్దమనిషి అంటూ సంబోధించే వారు. ఇప్పుడు ఆ ముసలాయన పాలన అంటూ కొత్తగా మార్పు చేసారు. గతంలో ఎన్నికల్లో గెలిచేందుకు హామీలు ఇచ్చి అన్ని వర్గాలను మోసం చేసారంటూ వర్గాల వారీగా జగన్ వివరించారు. నాడు దుష్టచతుష్టయం దోచుకోవటమే లక్ష్యంగా గజ దొంగల పాలన చేసారని ఆరోపించారు. ఈ రోజు ఎక్కడా అవితీనికి వివక్ష కు అవకాశం లేని పాలన సాగుతోందని చెప్పుకొచ్చారు. అటువంటి వారి పాలన కావాలా.. నిజాయితీగా బటన్ నొక్కి ప్రతీ ఇంటికి మేలు చేసే ప్రభుత్వం కావాలా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ వేదిక నుంచి రాష్ట్రంలోన జగనన్న చేదోడు కింద 3,30,145 మందికి రూ 330.15 కోట్ల ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి విడుదల చేసారు. వినుకొండకు సీఎం జగన్ వరాలు ప్రకటించారు.

### విశాఖ శారదా పీఠంలో వేద పోషణ అభినందనీయం

అభినందనీయమని చెప్పారు. పీఠం వార్షికోత్సవాల్లో పాల్గొని, పీఠాధిపతుల ఆశీర్వచనాలు అందుకోవడం ఆనందాన్నిచ్చిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో మంచి వాతావరణం ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. శంకరాచార్య అడుగుజాడల్లో నడుస్తున్న విశాఖ శారదాపీఠం చేస్తున్న అద్వైత ప్రచారం సంతోషదాయకంగా ఉందని అన్నారు.

### సుస్థిర అభివృద్ధి సాధించడానికి గల అవకాశాలను జర్మనీ ప్రతినిధి బృందంతో భూపేందర్ యాదవ్ భేటీ

త్రైపాక్షిక సహకారం కోసం, తొలుత విదేశాంగ మంత్రిత్వ శాఖను సంప్రదించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. . యొక్క వసుధైవ కుటుంబకం నినాదం ద్వారా భారతదేశం జీ -20 అధ్యక్ష పదవి నిర్వహించి మార్గనిర్దేశం చేస్తుందన్నారు. ప్రపంచ దేశాల సమస్యలు కూడా ఇదే విధానమ్మతో పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. .అనేక రంగాల్లో రెండు దేశాల మధ్య ఉమ్మడి ప్రయోజనాలు ఉన్నాయని, జీవవైవిధ్యం, వాతావరణ మార్పులు, ఇంధన సాంకేతిక పరిజ్ఞానం వంటి కొత్త రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి గల అవకాశాలు గుర్తించాలని సమావేశం నిర్ణయించింది.

### భారీ స్థాయిలో పందులు నిర్మూలన

నుండి పందులను పూర్తిగా నిర్మూలిస్తామని, కొంత మంది పంపకం దారులు ఇప్పటికే పందులను బయటకు తరలిస్తున్నారని, పెంపకం దారులు తమ పందులను తరలించని యెడల, వారి పందులను కాల్చి వేస్తామని హెచ్చరించారు. విధులకు ఆటంకం కలిగిస్తే పెంపకం దారులపై చర్యలు తీసుకొనుటకు వెనుకాడబోమని హెచ్చరించారు.

### వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పలకా యశోద రవి, 81 కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ పెతకంశెట్టి జోసెఫ్, 83 వ వార్డ్ ఇంచార్జ్ జాజుల రమేష్, పెతకంశెట్టి జగన్మోహన్రావు, సకల గోవింద్,పెద్దాడ రామశంకర్, ఉగ్గిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### స్పందన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలో పెండింగ్ లో ఉండకూడదు

హాజరు వివరాలను యాప్ నందు నమోదు చేసేటట్లు చూడాలని అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 165 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీనివాస మూర్తి , మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మ్డ్ సాయుధ దళాలకు వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం పోలీసు శాఖకు వెన్నుముక వంటిది. ఈ శిక్షణ కార్యక్రమం లో సిబ్బంది అంకితభావం, ఏకాగ్రత తో నేర్చుకోవడం ద్వారా విధులలో మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని జిల్లా అదనపు ఎస్పీ డి విజయభాస్కర్, అల్లూరి సీతారామరాజు జిల్లా ఆర్ముడ్ రిజర్వు అదనపు ఎస్పీ సత్తిరాజు అన్నారు

జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఐపిఎస్., ఏ.ఎస్.అర్ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఐపిఎస్., వారి ఆదేశాలపై వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం లో భాగంగా రెండు జిల్లాల ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది శాంతి భద్రత సవాళ్లను ఎదుర్కొనే క్రమములో బంద్ లు, నిరశనలు, ఘోరావ్ రాస్తారోకోలు, అక్రమ సమావేశం చెదరగొట్టుటలో మాబ్ ఆపరేషన్ నిర్వహించడంలో రిజర్వ్ పోలీసులు తమ పనితీరును మెరుగుపరుచుకునేందుకు 15 రోజులపాటు జరిగే పునఃశ్చరణ తరగతులు మానసికంగా, శారీరకంగా దృఢంగా విధులు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని జిల్లా అదనపు ఎస్పీలు తెలిపారు.అనకాపల్లి ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పునఃశ్చరణ తరగతులు పీటి, యోగ,మెడిటేషన్, గార్డ్స్, ఎస్కార్ట్స్, ఫీల్డ్ క్రాఫ్ట్, మాబ్ కంట్రోల్, ఫైరింగ్, ఆర్మ్స్ డ్రిల్, విఐపి సెక్యూరిటీ తదితర అంశాలపై శిక్షణ ఇస్తారు.మానసిక, శారీరక ఆరోగ్యం పై సంబంధిత వైద్యులు, ఆర్థిక నిర్వహణ తదితర అంశాలపై నిష్ణాతులతో తరగతులు నిర్వహిస్తారు.

ఆర్థిక అంశాలు నిర్వహణపై సిబ్బందికి చార్టెడ్ అకౌంటెంట్ రజిత ద్వారా తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, అరవింద్ కిషోర్, వెంకట్రావు, సతీష్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయాల మధ్య ఎంఓయు



కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకె ప్రాంగణంలో ది.30.01.2023 సోమవారం విసి కాన్ఫరెన్స్ హాలు నందు ఇంక్యుబేషన్ సెంటర్ ఆధ్వర్యంలో అమెరికా దేశం కాలిఫోర్నియాలోని యూనివర్శిటీ ఆఫ్ సిలికానాంధ్ర మరియు జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయాల మధ్య ఎంఓయు జరిగింది. జెఎన్‌టియుకె నుండి గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు, రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్డి ప్రొ.డి.కోటేశ్వరరావులు విచ్చేయగా యూనివర్శిటీ ఆఫ్ సిలికానాంధ్ర నుండి ప్రొవోస్ట్ శ్రీ రాజు చామర్తి, ఛైర్మన్ శ్రీ పి.వేణుగోపాల్‌లు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఇంక్యుబేషన్ సెంటర్ అడ్వయిజర్ ప్రొ.జెవిఆర్.మూర్తి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ జెఎన్‌టియుకె మరియు యూనివర్శిటీ ఆఫ్ సిలికానాంధ్రల మధ్య ఒప్పందం ద్వారా ఉమ్మడి ప్రాజెక్ట్‌లు, పరిశోధనలు, ఫ్యాకల్టీ & స్టూడెంట్ ఎక్చేంజ్, స్టడీ టూర్స్, షార్ట్ టెర్మ్ కోర్సులు చేయడానికి మరియు పరిశ్రమల సహకారంతో జాయింట్ ఎంఎస్ ప్రోగ్రామ్‌లు ప్రారంభించడానికి వీలు కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె తొలి ఉపకులపతి ప్రొ. అల్లం అప్పారావు గారు, డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## 12 వ వార్డు లో మహాత్మ గాంధీ వర్ధంతి



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): మహాత్మా గాంధీ వర్ధంతి ని 12 వ వార్డు వైసిపి అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, వార్డు అధ్యక్షులు కన్నే టి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం అప్పన్న సన్నిధిలో ప్రముఖులు



సింహాచలం, (విశాఖ సమాచారమ్): శ్రీ వరలక్ష్మీ నరసింహ స్వామి వారిని గినియా బిస్సౌ, పశ్చిమ ఆఫ్రిక కు చెందిన . క్యాబినెట్ మంత్రి గినియా బిస్సౌ ప్రధాన మంత్రికి ప్రత్యేక సలహాదారుడు ఎక్సలెన్సీ రాజేశ్వర ప్రసాద్. స్వామి వారిని దర్శించుకున్నారు వీరికి అలయ ఇన్స్పెక్టర్ కనకరాజు పి ఆర్ ఓ నాయుడు సాగర స్వాగతం పలికి నాదస్వర వేదమంత్రాలతో స్వామి వారి దర్శనము కప్పస్తంభం అలింగము తదుపరి వేద పండితులచే వేద ఆశీర్వచనము చేసి స్వామివారి శేష వస్త్రంతో సత్కరింపచేసి ఆలయ ఇన్స్పెక్టర్ కనకరాజు స్వామి వారి ప్రసాదాలను అందజేశారు

# ప్రభుత్వ బాలుర వసతి గృహంలో నట శిక్షణ ప్రారంభం




ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): నటన నడక నడతను నేర్పుతోందని ప్రభుత్వ బాలుర గృహం సూపరింటెండెంట్ కే. వీరయ్య అన్నారు. నటన జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తుంది అని చెప్పారు. నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ ప్రభుత్వ బాలుర గృహంలో చేపట్టిన నట శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. చినగదిలిలోని బాలుర గృహంలో సోమవారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ తరచూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు నటన ఎంతగానో సహకరిస్తుందని ఆయన చెప్పారు. ఆత్మీయ అతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ నాగనబోయిన నాగేశ్వరావు (ఎన్.ఎన్. అర్) నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ బాలల కోసం పనిచేస్తుందని చెప్పారు. గడచిన దశాబ్ద కాలంగా ఎన్నో శిక్షణా శిబిరాలను నిర్వహించిన ఘనత ఈ సంస్థకు ఉందని తెలిపారు. శిక్షణ శిబిరం బాలల భవిష్యత్తుకు చక్కటి మార్గం చూపిస్తుందన్నారు. బాలుర గృహం డిప్యూటీ సూపరింటెండెంట్ పి. రమణ మాట్లాడుతూ ఇటువంటి అవకాశం చాలా అరుదుగా వస్తుందని అన్నారు. నవరస అసోసియేషన్ తో హోమ్ కి సత్సంబంధం ఉందని గుర్తు చేశారు. నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పి.వి రమణ మూర్తి మాట్లాడుతూ ఒక ఉన్నత ఆశయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొదట రెండు వారాలు ప్రాథమిక అంశాలలో శిక్షణ ఉంటుందని తరువాత రెండు వారాలు నాటకం తయారు చేస్తామని వివరించారు. ప్రభుత్వ బాలుర గృహంలో నట శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం ఇది మూడవ సారి అని చెప్పారు. కార్యశాల నిర్వహించేందుకు అవకాశం కల్పించిన బాలుర గృహం యాజమాన్యానికి నవరస మూర్తి, నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

# విధుల్లో అంకితభావం అభినందనీయం



గాజువాక, (విశాఖ సమాచారమ్): విధుల్లో అంకిత భావం తో పని చేయటం అభినందనియమని ట్రాఫిక్ డిపార్ట్మెంట్ డి. జి. ఎం.ఎస్. వి. యన్.రాజు అన్నారు. సోమవారం ట్రాఫిక్ డిపార్ట్మెంట్ లోకో షెడ్ లో ఉద్యోగ విరమణ చేయనున్న అధికారి ఎం. ఈ.బేగ్ కి లోకో రిపేర్ షాప్ లో సన్మానించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 3 దశాబ్దాలు గా ఉక్కు కర్మాగారం లో ఆయన అందించిన సేవలు మర్చిపోలేమని, ఓపిక, సహనం తో విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందిన ఆయన ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యం గా ఉండాలని అన్నారు. అనంతరం సన్మానించి మెమంటో అందజేశారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ డిపార్ట్మెంట్ అధికారులు కే. పి నాయుడు, రవికుమార్, వెంకటేశ్వేరావు, కార్మికులు కారు రమణ, గోవింద్, విశ్వేశ్వరావు, శ్రీనివాస్, సాయి బాబు, సీతారామరాజు, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై ఆందోళన చెందవద్దు

విజయనగరం: జిల్లాలో రైతులు ధాన్యం సేకరణపై దిగులు చెందాల్సిన పనిలేదని, ఇప్పటికే రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను తిరిగి ప్రారంభించామని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ చెప్పారు. పౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా ఒక యాప్‌ను రూపొందించి రైతుల వద్ద ఇంకా మిగిలి వున్న ధాన్యంపై వివరాలు సేకరించగా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం ఇంకా సేకరించవలసి వుందని నిర్ధారణకు వచ్చామన్నారు. ఈ మేరకు ధాన్యం సేకరణను ఆయా రైతుభరోసా కేంద్రాల ద్వారా ఇప్పటికే ప్రారంభిం చామన్నారు. చిన్న సన్నకారు రైతుల వద్ద మిగిలి వున్న ధాన్యం సేకరణకు తొలి ప్రాధాన్యత ఇస్తామ న్నారు. తహశీల్దార్, వ్యవసాయ అధికారితో కూడిన మండల కమిటీలు ఆర్.బి.కె.లను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించి త్వరగా సేకరణ జరిగేలా చర్యలు చేపడతారని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజనులో ఇప్పటివరకు 2.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి సేకరించామని పేర్కొన్నారు. 500 రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతోందన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యంకు గాను రూ.422 కోట్లు చెల్లింపులు చేశామని, గోనె సంచులు, ధాన్యం రవాణా ఛార్జీలు, హమాలీ ఛార్జీలు కూడా చెల్లించామన్నారు. జిల్లాలోని రైతులు ఎవ్వరూ ధాన్యం కొనుగోలు పట్ల ఆందోళనలకు గురికాకుండా తమ సమీపంలోని రైతుభరోసా కేంద్రానికి వెళ్లి ధాన్యం విక్రయించుకోవచ్చని పేర్కొన్నారు. ఇతర సమస్యలు ఏమైనా వుంటే టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి తెలియజేయవచ్చన్నారు.

పంచాంగం
మంగళవారం 31-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర ఋతువు
పుష్య మాసం

తిథి : శు. దశమి ప. 02.33
నక్షత్రం : రోహిణి రా. 02.55
వర్జ్యం : ప. 02.15 ల 03.56 వ


సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607

# స్పందనలో 165 అర్జీలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ప్రజల నుండి స్వీకరించారు.

డి ఆర్ ఓ పి. వెంకటరమణ, ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు అర్జీలు స్వీకరించారు. స్పందనలో 165 అర్జీలను అధికారులు ఫిర్యాదుదారుల నుండి స్వీకరించారు

## ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపి న్యాయం చేయండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీస్ కార్యాలయంలో జనవరి 30 న జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఐపీఎస్., "స్పందన" కార్యక్రమంలో విన్నవించే ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారంచూపి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

స్పందనకు వచ్చిన ఫిర్యాదుల్లో ముఖ్యంగా ఆస్థి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ సూచించారు

## కొండవాలు భూ సమస్య పై వై. వి సుబ్బారెడ్డి కి వినతి పత్రం అందజేత



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): సర్వేనెంబరు 275 సింహాచలం, దేవస్థానం పరిధిలో ఉన్న హనుమంతువాక కొండవాలు భూముల సమస్యను పరిష్కరించాలని విశాఖ సర్క్యూట్ హౌస్ లో ఉన్న రీజనల్ కోఆర్డినేటర్ వై. వి సుబ్బారెడ్డి దృష్టికి విశాఖ తూర్పు నియోజకవర్గం వైకాపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు 9వ వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గత జీవీఎంసీ ఎన్నికల్లో కొండవాలు ప్రాంతం భూ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చామని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టి త్వరగా పూర్తి చేయాలని సుబ్బారెడ్డి ని కోరారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ 98 వ వార్షికోత్సవాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వచ్చే నెల 1,2,3, తేదీల్లో 98వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్మిస్తామని ఆలీ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్ తెలియజేశారు. మొదటి రోజు ధ్వజారోహణం, బలిహారణము, సాయంత్రం శ్రీ నాగేశ్వర స్వామి శ్రీ జనార్ధన్ సోమవార్ల మహోత్సవం, చిన్న వీధి రామాలయం వద్ద ఎదురు సన్మాహ కార్యక్రమం, శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, రాత్రికి ఆలయ ముఖ మండపం నందు శ్రీవార్ల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని ఆయన తెలియజేశారు. రెండవ రోజు సాయంత్రం సదస్యము, నాగవల్లి, పండితులు సత్కారం, మూడవరోజు శ్రీవార్ల పుష్పాంజలి సేవ జరుగుతాయని ఆయన తెలియజేశారు. కావున భక్తులందరూ స్వామివారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించిలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి. కొరుపోలు జగదీశ్వరరావు. కోశాధికారి. శ్రీధర్రాలసోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పుల శ్రీనివాసరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో కుష్టు నివారణకు ప్రతిజ్ఞ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి సమక్షంలో, జిల్లా వైద్యాధి కారి డాక్టర్ ఏ.హేమంత్, జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ శారదాబాయి అన్ని శాఖల జిల్లా అధికార్ల తో కుష్టు నివారణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవ వేడుకను దేశమంతా ఒక పండుగలా నిర్వహించుకుంటున్న ఈ తరుణములో అనకాపల్లి జిల్లా ప్రజలము మరియు జిల్లా పరిపాలన విభాగానికి చెందిన మేము మా జిల్లాను కుష్టు వ్యాధి నుంచి విముక్తము చేయడానికి వున్న ఏ అవకాశాన్ని వదులుకోమని ప్రకటిస్తున్నాము.

కుష్టు వ్యాధిని సులభంగా గుర్తించవచ్చు, దీనిని చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చు. మా జిల్లాలో ఉన్న అన్ని కుష్టు వ్యాధి కేసులను ప్రారంభ దశలోనే కనుగొనుటకు పూర్తిగా కృషి చేస్తాము. ఈ లక్ష్యాన్ని సాధించడానికి జిల్లాలో వున్న అన్ని వనరులను వినియోగించుకుంటాము. ఇదే సమయములో కుష్టు వ్యాధి సోకిన వారిపట్ల మేము ఎలాంటి వివక్ష ప్రదర్శించము ఇతరులు కూడా అలాంటి వివక్ష ప్రదర్శించటాన్ని అంగీకరించము. మేము విడిగాను, సమిష్టిగాను కృషి చేసి సమాజములో కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల ఉన్న వివక్షను, చిన్న చూపును తొలగించి వారిని ప్రధాన జన జీవన స్రవంతిలోకి తీసుకురావడానికి అన్ని విధాలా కృషి చేస్తాము.

## ప్రముఖ విద్యావేత్త మేకా రంగయ్య అప్పారావు వర్ధంతి



ఎం.ఆర్. అప్పారావుగా ప్రసిద్ధిచెందిన నూజివీడు జమిందారీ కుటుంబానికి చెందిన ఈయన పూర్తి పేరు మేకా రంగయ్య అప్పారావు విద్యావేత్త, మాజీ మంత్రి, శాసనసభ్యుడు. ఈయన మర్చి 21, 1915 న జన్మించారు.

ఇతను కృష్ణా జిల్లా నూజివీడు గ్రామంలో 1915 మార్చి 21 న రాజా మేకా వెంకటాద్రి అప్పారావు, రామయ్యమ్మ దంపతులకు జన్మించాడు. ఇతని విద్యాభ్యాసం నూజివీడు, మచిలీపట్నం నోబుల్ కళాశాల, మద్రాసు క్రైస్తవ కళాశాల, ఆంధ్ర విశ్వకళాపరిషత్ లలో సాగింది.

ఇతను నూజివీడు శాసనసభ నియోజకవర్గం నుండి వరుసగా 1952, 1957, 1962, 1967, 1972లలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా గెలుపొందాడు. నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాలలో కొంతకాలం సాంస్కృతిక, అబ్కారీ శాఖామాత్యులుగా సేవలందించాడు. ఆ తరువాత రాజ్యసభకు ఎన్నికయ్యాడు. అప్పారావు, బెజవాడ గోపాలరెడ్డి, పి.వి.జి.రాజు ల సమకాలీకుడు. తొలిసారిగా 1952లో సి.పి.ఐ అభ్యర్థి దాసరి నాగభూషణరావును ఓడించి, శాసనసభకు ఎన్నికైన అప్పారావు, 1989లో ఒక్క సారి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసి, కాంగ్రెస్ అభ్యర్థి పాలడుగు వెంకట్రావు చేతిలో ఓడిపోయిన తరుణం తప్ప మరెన్నడూ ఎన్నికలలో ఓటమి చవిచూడలేదు.

అప్పారావు టెన్నిసు ఆటగాడు.ఇతని తండ్రి తెలుగులోకి అనువదించిన గీతా గోవిందాన్ని ఆంగ్లంలోకి మార్చాడు. ఉమర్ ఖయ్యాం, రుబాయిత్ లను గేయ రూపంలో రాశారు. చంద్రగుప్త, యాంటిగని నాటకాలు రాశాడు. అప్పారావు 1974 నుండి 1980 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా పనిచేశాడు. నూజివీడులో ధర్మ అప్పారావు కళాశాలను ప్రారంభించాడు.

ఎన్నో సాహిత్య, సాంస్కృతిక సంస్థలకు సాయమందించిన ఈయన జనవరి 31, 2003న పరమపదించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్

9490833108.

## దేవస్థానం భూ సమస్యలపై వినతి పత్రం అందజేత



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): శ్రీ వరహాలక్ష్మి నరసింహస్వామి, సింహాచలం దేవస్థానం సర్వే నెంబర్ 275 లో భూ సమస్యలు దేవస్థానం భూములలో నివసిస్తున్న నిరుపేదలకు మౌలిక వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం ప్రజను పట్టించుకోవడం మానేసింది. తాటాకు ఇల్లు కు రేకుల షెడ్ వేసుకునే అవకాశం కల్పించలేదు. చిన్న చిన్న మరమ్మత్తులు చేసుకోనివ్వటం లేదు, బాత్ రూమ్ కట్టుకునే అవకాశం కుడా ఇవ్వటం లేదు.గతం లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 229 లో పొందుపరచిన అంశాలను కుడా పట్టించుకోలేదు 229 ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదు అని వెలగపూడి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రాజకియ్య నాయకులు కులు, ప్రభుత్వం అధికారులు, కలెక్టర్ సమక్షంలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం దేవస్థానం సిబ్బందితో తాటాకు ఇల్లు కు రేకుల షెడ్ వేసుకునేందుకు, బాత్ రూమ్ లు కట్టుకునేందుకు, చిన్న చిన్న రిపేర్లు చేసుకునే అవకాశం కల్పించాలని గత ఏడాది అక్టోబర్ 22 న డి.ఆర్.సి మీటింగ్ లో ఏకగ్రీవంగ ఆమోదం తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం చాటుగా ప్రజకు మోసం చేస్తూనే ఉంది. ఆమోదం తెలిపినట్టే తెలిపి ప్రజలకు మసిపూసి మారేడు కాయ్ చూపించారు.కలెక్టర్ సమక్షంలో ఆమోదం తెలిపి ప్రజలకు మౌలిక వసతులు కల్పించకుండా అడ్డు పడుతున్నారు. దేవస్థానం సమస్యల పై ఈరోజు స్పందన కార్యక్రమం లో కలెక్టర్ కార్యాలయం జె. సి విశ్వనాథన్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని . ఈ విషయం పై స్పందించిన జెసి . విశ్వనాథ్ సింహాచలం దేవస్థానం ఈవో పిలిపించి కారణాలు అడిగి తెలుసుకొని సమస్య ను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు 9 వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్, 12 వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాలరాజు,12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం,సీనియర్ నాయకులు దువ్వి తాతారావు, చిట్టయ్య, వానపల్లి గణేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసిలో "స్పందన"కు 52 వినతులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు సోమవారం నిర్వహించారు.

**"స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 52 ఫిర్యాదులు:**

"స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 2, రెండవ జోనుకు 3, మూడవ జోనుకు 11, నాలుగవ జోనుకు 3, అయిదవ జోనుకు 12, ఆరవ జోనుకు 7, ఎనిమిదవ జోనుకు 4, మెయిన్ ఆఫీసునకు 2, మొత్తము 52 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో పరిపాలనా %డ% అక్కౌంట్స్ విభాగానికి 8, రెవెన్యూకు 3, ప్రజారోగ్యానికి 2, టౌన్ ప్లానింగ్ కు 23, ఇంజినీరింగ్ / హార్టికల్చర్ కు 11, యుసిడికి 5 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "స్పందన" కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., ఆ తరువాత వారం వచ్చే "స్పందన" కార్యక్రమానికి అర గంట ముందుగా సమర్పించ వలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నిర్వహిస్తున్న "డయల్ యువర్ మేయర్" కార్యక్రమంలో కూడా..., అదే మాదిరిగా ప్రజా వినతుల పై చేపట్టిన చర్యల వివరాలతో తరువాత నిర్వహించబోయే "డయల్ యువర్ మేయర్" కార్యక్రమానికి అరగంట ముందుగా కూడా ఆ యా వివరాలుతో సంబంధిత విభాగాధిపతులు సమాచారాన్ని సిద్ధం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఆ యా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయో తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని కమిషనర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి. సన్యాసి రావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, ప్రధాన పట్టణ ప్రణాళికాదికారి సురేష్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, జెడి(అమృత్) విజయ భారతి, సెక్రెటరి పి. నల్లనయ్య, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్యకళ, పర్యవేక్షక ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మ గాంధీ ఆశాయాలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



గాజువాక, (విశాఖ సమాచారమ్): బాపూజి జాతిపిత మహాత్మ గాంధీ 74వ వర్ధంతి సందర్భముగా పాత గాజువాక టీడీపి కార్యాలయంలో విశాఖ టీడీపి పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆయన చిత్ర పటానికి పూల మల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ అహింస సిద్ధాంతాన్ని ప్రపంచానికి వెలుగెత్తి చాటిన చరిత్ర పూజ్య బాపూజిది అన్నారు. ప్రతి ఒక్కరూ మా గాంధీ సిద్ధాంతాలను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటరాజు,జిల్లా పార్టీ కార్యదర్శులు గోమాడ వాసు, సింగూరు అనంత, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు పరిటాలశ్రీనివాసు, గాజువాక టీడీపి నాయకులు మహ్మద్ ముర్తు, కణితి సన్యాసమ్మ, కదిరిపోలరాజు, కొరికిన చంద్రరావు, బుల్లెట్ శ్రీను, యలమంచి శ్రీను గొక్కాడు శివి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## గాంధీజీకి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్ వంశీ రెడ్డి



గాజువాక, (విశాఖ సమాచారమ్): జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ 74 పరిధి దల్లివానిపాలెం గ్రామంలో సంఘ సేవకుడు జాగరపు శ్రీను ఆధ్వర్యంలో గాంధీజీకీ ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డి, జీవీఎంసీ 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డిలు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలందరిని ఒక తాటిపై నిలిపి, పరాయిదేశ పాలన నుండి భరతమాతను విముక్తి చేయడం కోసం సత్యం, అహింసలే ఆయుధాలుగా చేసుకుని, విజయం సాధించిన మహనీయులు గాంధీజీ అని కొనియాడారు. ప్రతీ ఒక్క భారతీయుడు మహాత్ముని స్మరించుకుని , అహింసా వాదంతో ఎంత కఠినమైన లక్ష్యమైనా చేదించొచ్చని నిరూపించిన గొప్ప పోరాట యోధుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని వంశీరెడ్డి కీర్తించారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి, జీవీఎంసీ 73 వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, మార్టుపూడి పరదేశి, జివి రమణ, వాసు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ప్రారంభం



గాజువాక, (విశాఖ సమాచారమ్): పేదవాడి కడుపు నింపడం కోసం నాడు టిడిపి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసిందని అటువంటి క్యాంటీన్లు పై కూడా కక్షపూర్వక చర్యలు తీసుకొని ప్రస్తుత ప్రభుత్వం అవి తీసేసిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్నాథం అన్నారు. పేదవాడి కోసం నిరంతరం ఆలోచించే పార్టీ టిడిపి పార్టీ అని ప్రతి పేదవాడు కడుపునిండా తినాలని ఉద్దేశంతో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశారని ప్రజలు ఎంతగానో ఆదరించిన అన్న క్యాంటీన్లను తొలగించారని అయినప్పటికీ టిడిపి నాయకులు ప్రజలకు అండగా ఉంటున్నారని ఈ సందర్భంగా అన్నారు. రానున్న రోజుల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తిరిగి పేదవాడికి లబ్ది చేకూరే ప్రతి పథకం టిడిపి అందిస్తుందని అన్నారు. అన్న క్యాంటీన్ ఏర్పాటు కృషిచేసిన ఎన్నారై విభాగంను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ జయరాం కోమటి ఉప మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, పప్పల చలపతిరావు, బుద్ద నాగ జగదీశ్వరరావు ప్రగడ నాగేశ్వరరావు,టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## గాంధీజీ మార్గం అనుసరణీయం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతిపిత మహాత్మ గాంధీ చూపిన మార్గాన్ని మనమందరం అనుసరించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ అన్నారు. సోమవారం గాంధీ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ లోని మహాత్మ గాంధీ విగ్రహనికి జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, డిఆర్ఓ శ్రీనివాస మూర్తి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యానికి పోరాడిన గొప్ప వ్యక్తి గాంధీజీ అన్నారు. సత్యం, అహింస గాంధీజీ నమ్మె సిద్ధాంతాలు అన్నారు. నూలు వడికి, మురికివాడలు శుభ్రం చేస్తూ అన్ని కులాలు, మతాలు ఒకటి అని చెప్పిన మహానుభావుడన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ ఒ శ్రీనివాస మూర్తి, పలువురు జిల్లా అధికారులు , కలెక్టరేటులోని అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు 146 వినతులు



విజయనగరం: జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన వినతుల కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 146 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి సంబంధించి అత్యధికంగా 109 ఉన్నాయి. హౌసింగ్ కు 12, మున్సిపల్ శాఖ కు 05, వైద్య శాఖ కు 12 మిగిలినవి ఇతర శాఖలకు చెందిన వినతులు . పింఛన్ల కోసం, రేషన్ కార్డుల జారీ, ఉపాధి కల్పన, ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు ఇతర సమస్యలపై మిగిలిన వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి, జె.సి మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి రావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు పద్మావతి, సూర్యనారాయణ, దొర పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. స్పందన లో అందిన వినతులు పెండింగ్ పెట్టకుండా గడువు లోగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.

## జగనన్న చేదోడు 13,086 మందికి 13 కోట్ల 86 వేలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈ ఆర్థిక సంవత్సరంలో జగనన్న చేదోడు నేస్తం పథకం ద్వారా మూడవ విడతగా జిల్లాలో 13,086 మంది లబ్ధిదారులకు రూ. 13.086 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి తెలిపారు. సోమవారం నగరంలోని గుండాల వద్ద గల సచివాలయ సమావేశ మందిరంలో జిల్లా బీసీ సేవా సహకార శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6260 మంది దర్జీ పనివారికి రూ 6 కోట్ల 26 లక్షలు, 4629 మంది రజకులకు 4 కోట్ల 62 లక్షల 90 వేలు, 2,197 మంది నాయీ బ్రాహ్మణులకు 2 కోట్ల 19 లక్షల 70 వేలు జమ చేసినట్లు చెప్పారు. కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న షాపులున్న నాయీ బ్రాహ్మణులు, రజకులు దర్జీలు(టైలర్లు) ఆర్థికంగా నిలదొక్కుకొనుటకు సంవత్సరానికి రూ. 10 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తున్నట్లు చెప్పారు. జిల్లాకు సంబంధించి మొదటి రెండవ విడత లలో 24,645 మంది లబ్ధిదారులకు 24 కోట్ల 64 లక్షల 50 వేలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ బిసి సంక్షేమ అధికారి కే. సురేష్ కుమార్, బీసీ కార్పొరేషన్ సహాయ ఎగ్జిక్యూటివ్ అధికారి వి.రమణమ్మ, లబ్ధిదారులైన నాయి బ్రాహ్మణులు, రజకులు, దర్జీలు( టైలర్లు) తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు

## స్పందనకు 96 అర్జీలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడులకలను కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ అడుగుజాడలలో జాతి నడవాలని పిలుపునిచ్చారు. శాంతికి మారుపేరు గాంధీ అని, సత్యాగ్రహం, అహింసా సిద్ధాంతాలతో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించారని తెలిపారు. ఆశయసాధనకు మహాత్మాగాంధీని స్ఫూర్తిగా తీసుకొని యువత విద్య, ఉద్యోగ రంగాలలో లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని తెలిపారు. అనంతరం ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఒ. ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్ స్పందన కార్యక్రమంలో ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి ప్రజలు సామాజిక, వ్యక్తిగత సమస్యలపై 96 అర్జీలు అందజేసారు. మక్కువ మండలం శ్రీబిల్లివలస గ్రామానికి చెందిన పి.తిరుపతిరావు గ్రామం నుండి దీరడవలస గ్రామం రహదారి మధ్యలో గల కల్వర్ట్ ను నిర్మాణం చేసామని, ఆర్థికంగాయిబ్బందులు పడుతున్నామని, కావున ఆ పనుల బిల్లులు వెంటనే మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.భామిని మండలం మనముకొండ గ్రామానికి చెందిన ఎన్.అన్నయ్య, ఇతరులు 20 సంవత్సరాలుగా మనముకొండ గ్రామంలో నివసిస్తున్నామని, సర్వేనెంబర్ 57-1 లో 14.96 ఎకరముల భూమిని సాగు చేసుకుంటున్నామని, ఆ భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.

పార్వతీపురం మండలం నర్సీపురం గ్రామం నకు చెందిన సిహెచ్. కృష్ణమ్మ, గ్రామస్తులు వారు సాగు చేస్తున్న భూమికి సంబంధించిన డి పట్టాలు లోన్ ఇప్పిస్తామని తీసుకున్నారని, వారి పట్టాలు వారికి ఇప్పించవలసిందిగా వినతి పత్రం సమర్పించారు.

పార్వతీపురం మండలం దాలినాయుడువలస గ్రామానికి చెందిన డి.హైమావతి మరియు గ్రామస్తులు గ్రామంలో ఆరు మాసాలుగా త్రాగునీరు సదుపాయాలులేవని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని అర్జీ అందజేశారు.సాలూరు మండలం దళాయివలస గ్రామానికి చెందిన ఎం.కామయ్య, 17 మంది ఇతర రైతులు త్రీఫేస్ కరెంట్ లైన్ మరియు క్రొత్త వ్యవసాయ బోర్లు నిమిత్తం సబ్సిడీ రాయితీని మంజూరు చేయాలని కోరారు.భామిని మండలం కొరమ గ్రామానికి చెందిన బి.సరోజినీ గత 20 సంవత్సరాలుగా సర్వే నంబర్ 524/11 లో ఎకరం భూమిని మేము సాగు చేసుకుంటున్నామని, రెవెన్యూ అధికారులు సర్వే చేసారని, కానీ సర్వేనెంబర్ 525/11 గా మార్చి పట్టా ఇచ్చారని, తప్పును సవరించి పట్టాను మంజూరుచేయాలని కోరారు.గరుగుబిల్లి మండలం గ్రామానికి చెందిన కే. తవిటయ్య తన కూతురు మూడవ తరగతి చదువుతుందని తనకి జగనన్న అమ్మబడి డబ్బులు జమ కావడం లేదని, సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు అందజేశారు.పాచిపెంట మండలం గోగాడవలస గ్రామానికి చెందిన జి.సూర్యనారాయణ కిరాణా షాపు ఏర్పాటు చేసుకొనుటకు గాను సబ్సిడీ రుణం మంజూరు చేయాలని కోరారు.పార్వతీపురం పట్నానికి చెందిన జి.పార్వతి తన పాత సదరం ఐ.డి ని రద్దు చేసి క్రొత్త సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. కొమరాడ మండలం సివిని గ్రామానికి చెందిన టి.గుంపయ్య తనకి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.విభిన్న ప్రతిభావంతులకు కలెక్టరు కార్యాలయంలో సెల్లారు హాలు నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో సీతానగరం మండలం పెద్దఅంకులం గ్రామానికి చెందిన గొట్టపు సింహాచలానికి జాయింటు కలెక్టరు ఒ. ఆనంద్ ఊతకర్రలు అందజేసారు. స్పందనలో విభిన్న ప్రతిభావంతులు తమ సమస్యలపై అయిదు అర్జీలు అందజేశారు. సీతానగరానికి చెందిన గొట్టపు సింహాచలం ఉతకర్రలు కావాలని, అంబటి సత్యనారాయణ హియరింగ్ ఎయిడ్ మంజూరుచేయాలని, ఆకుల రజని ట్రై సైకిల్ మంజూరుచేయాలని కోరగా, కొమరాడ కు చెందిన మరడాన సాయికుమార్ లాప్ టాప్ కొరకు, పార్వతీపురం నకు చెందిన గుర్రెడ్డిరామారావు ఉపాధి కల్పించాలని ధరఖాస్తు చేసుకున్నారు.స్పందన కార్యక్రమం అనంతరం గాంధీ వర్థంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న లెప్రసీ వ్యాధి నిర్మూలన పక్షోత్సవాలను ప్రారంభిస్తూ ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమాలలో జిల్లా వైద్యాధికారి బి.జగన్నాధరావు, జిల్లా విధ్యాశాఖాధికారి ఎస్.వి.రమణ, జిల్లా పశుసంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శ కుష్ఠువ్యాధి అవగాహన కార్యక్రమం



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించు కొని ప్రతి సంవత్సరం జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేది నాటి వరకు 15 రోజులు పాటు కుష్ఠువ్యాధి గురించి ప్రజకు అవగాహన కల్పించుట కొరకు స్పర్శ కుష్ఠువ్యాధి అవగాహన కార్యక్రమం నివ్వహించుట జరుగుతుంది.

ఈ ప్రచార కార్యక్రమం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం "జాతీయ కుష్ఠ నిర్మలను కార్యక్రమం" ద్వారా ప్రజలలో కుష్టువ్యాధి పట్ల అవగాహన కల్పించుట కొరకు మరియు ముఖ్యంగా కుష్ఠువ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా ఉండుట కొరకు తీసుకోవలసిన చర్యల గురించి ప్రజలకు అరగాహన కల్పించే నిమిత్తం ఈరోజు నుండి 15 రోజల పాటు జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికాణుల ఆధ్వర్యంలో " స్వర్శ కుష్ఠువ్యాధి అవగాహన కార్యక్రమం' 2023 నిర్వహించుట జరుగుతుందని జిల్లా

లెప్రసీ ఎయిడ్స్ మరియు క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ యన్. అనురాధి తెలిపారు. తే 30.01.2023 న సోమవారం నాడు జిల్లా పరిపాలనాధి కారి కలెక్టర్ గారు ఈ సారాం గురించి అధికారికంగా ఈస్వర్శ కార్యక్రమం గురించి ప్రజలకు సందేశం ఇస్తారని తెలియ చేసినారు. కావున జిల్లా ప్రజలందరూ ఈ " స్వర్శ అవగాహన కార్యక్రమం" లో భాగస్వాములై కుష్ఠు రహిత సమాజ కోసం చేయి చేయి కలుపుదాం, కుష్టు వ్యాదిగ్రస్తులు పట్ల ప్రేమాభిమానాలు చూపిస్తూ వారిని గౌరవిద్దాం. లెప్రసీతో పోరాడుదాం మరియు కుష్టు వ్యాధని గత చరిత్రగా మార్చేద్దాం - కుష్ఠువ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దాం - అనే బాధ్యత గల పౌరులు అందరూ ఇలాంటి కార్య క్రమంలో పాల్గోని విజయవంతం చేయాలని కోరుతున్నాం

# ప్రజారంజకంగా జగనన్న పాలన



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** సంక్షేమ, అభివద్ధి సమాంతరంగా అందిస్తూ సిఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందిస్తున్నారని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగనన్న చేదోడు పథకం కింద రజకుల నాయీ బ్రాహ్మణులు, టైలర్లు సహా 3.3 లక్షల మంది లబ్ధిదారులకు సీఎం జగన్ రూ. 330 కోట్లు విడుదల చేయడంతో, కాంక్రీట్‌లో పెట్టుబడి పెట్టడం కంటే ప్రజల కోసం పెట్టుబడి పెట్టడం మంచిదని మరోసారి నిరూపించారన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో చిట్టచివరి నియోజకవర్గంగా పాతపట్నం నిలిచిందని, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివద్ధికి దూరంగా నిలిచిపోయిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని రంగాల్లో పాతపట్నంను అభివద్ధి చేసిందని వివరించారు. నరసన్నపేట నుంచి పాతపట్నం వరకు జాతీయ రహదారి నిర్మాణం, వంశధార నిర్వాసితులకు గత ప్రభుత్వం రూ.400 కోట్లు అందించామని చెప్పారు. కానీ అది అర్హులకు అందకుండా నాయకుల జేబుల్లోకి చేరిపోయిందని విమర్శించారు. అనంతరం వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రూ.216 కోట్ల అదనపు పరిహారం అందించి అర్హులందరికీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి న్యాయం చేశారని అన్నారు. హిరమండలం రిజర్వాయర్ నుంచి ఉద్దానం తాగునీటి ప్రాజెక్టుకు మంచినీటిని అందించేందుకు రూ.700 కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. అయితే ఈ పథకానికి అనుసంధానం చేస్తూ పాతపట్నం నియోజకవర్గంలోని మూడు మండలాలకు తాగునీటిని అందించాలని సీఎం జగన్మోహరెడ్డిని కోరామన్నారు. అయన కోరిన వెంటనే మంచిమనసుతో తాగునీటిని అందించేందుకు మెళియాపుట్టి, హిరమండలం, పాతపట్నం మండలాలకు రూ.264 కోట్లు మంజూరు చేశారన్నారు. వర్షాకాలంలో రిజర్వాయర్ లో పూర్తిస్థాయిలో నీటి మట్టం నిల్వ చేసుకునే విధంగా రూ.200 కోట్లతో ఎత్తిపోతల పథకం మంజూరు చేశారని, ఈ పథకం పూర్తయితే 2.30 లక్షల ఎకరాలకు సాగునీరు స్థిరీకరించడానికి వీలవుతుందన్నారు. గోపాలపురం గ్రామం వద్ద మురుగునీరు కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నామని ఈ సమస్య పరిష్కారానికి ఉన్నతస్థాయిలో అధికారుల దష్టికి తీసుకెళ్లానన్నారు.

అలాగే పాతపట్నం నియోజకవర్గంలో రైల్వే ట్రాక్ పై ఫ్లై ఓవర్ నిర్మాణం, ఆమదాలవలస, కొత్తూరు మధ్య పలు చోట్ల వంతెనలు నిర్మించాలని ముఖ్యమంత్రిని కోరినట్టు ఆమె చెప్పారు. ఉద్దానం నెఫ్రోపతీ అనేది ముఖ్యంగా ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉందన్నారు. 2019 వరకు దశాబ్దాలుగా ఏమీ చేయలేదని, సీఎం జగన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దానం ప్రాంతంలో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. అలాగే గ్రామాల్లో వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు ఏర్పాటుతో రైతులకు మేలు జరుగుతుందన్నారు.

**జగనన్నతోనే మహిళా సాధికారత**

సీఎం జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివద్ధి చెందారన్నారు. మహిళలను జగనన్న ప్రభుత్వం ఆదుకుంటుంటే చూసి ఓర్వలేక చంద్రబాబు అండ్ కో తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తాము గడపగడపకూ మన ప్రభుత్వంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్తున్న సమయంలో వారంతా తమకు స్వాగతం పలికి జగనన్న పథకాలకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అన్నివర్గాల ప్రజల ఆదరణతో రానున్న ఎన్నికల్లో 175కి 175 స్థానాలు సాధించడం ఖాయమని రెడ్డి శాంతి తెలిపారు. ప్రజాసమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న తమకు ప్రజాభిమానం కూడా అంతేస్థాయిలో ఉందన్నారు.

# తాళబురిడిగ్రామంలోని కుమ్మరిబంధ ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం తాళబురిడి గ్రామంలోని కుమ్మరిబంధ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహచక్రవర్తి, పార్వతిపురం మన్యంజిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, పార్వతిపురం మండల అధ్యక్షులు బలగ శంకర్ రావు తదితరులు జిల్లా జాయింట్ కలెక్టర్ ను కోరారు.

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వారు జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసి జిల్లాలో జరుగుతున్న చెరువుల ఆక్రమణలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాళ్లబురిడి లోని కుమ్మరి బంద ఆక్రమణకు గురవుతోందని తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పార్వతీపురం పట్టణంలో ఉన్న చెరువుల్లో ఆక్రమణలు జోరు అందుకున్నాయని ఆయా చెరువుల్లో పక్క భవనాలు నిర్మాణాలు జరుగుతున్నాయని తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో బోర్డులు పెట్టిన చెరువుల్లో సైతం నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. చెరువుల ఆక్రమణ వలన భూగర్భ జలాలు వృద్ధికావని, వర్షపు నీరు నిల్వ ఉండదని, వర్షాలు కురిసే అవకాశం ఉండదని పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పేదల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు



**విజయనగరం:** పేద ప్రజల సంక్షేమం.. ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తద్వారా ఎంతో మంది వెనుకబడిన వర్గాల వారికి ఆర్థిక భరోసా కలుగుతుందని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అందరి సంక్షేమం గురించి ఆలోచిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. జగనన్న చేదోడు పథకం మూడో విడత నిధుల విడుదల కార్యక్రమానికి హాజరైన ఆయన మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు.

కులవృత్తే ప్రధానంగా జీవనం సాగించే నాయీ బ్రాహ్మణులకు, దర్జీలకు, రజకులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందని ఉద్ఘాటించారు. ఈ నిధులను వినియోగించుకోవటం ద్వారా ఆయా వర్గాల వారు మరింత ఆర్థిక పురోగతి సాధించాలని ఛైర్మన్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అన్ని వర్గాల ఆర్థిక సమానత్వమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన సాగుతోందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉండే ప్రతి వర్గానికీ న్యాయం జరిగేలా అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి జగన్ మోహన్ రెడ్డికి మరొక సారి తమ ఆశీర్వాదాలను అందించాలని విజ్ఞప్తిచేశారు. జగనన్న చేదోడు పథకం మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా వినుకొండ నుంచి సోమవారం ప్రారంభించారు. ప్రసంగం అనంతరం మీట నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులను జమ చేశారు. కార్యక్రమంలో జిల్లా నుంచి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, స్థానిక మేయర్ వెంపడాపు విజయలక్ష్మి స్థానిక కలెక్టరేట్ వీసీ హాలు నుంచి పాల్గొన్నారు.

**17,245 మందికి రూ.17.245 కోట్ల ఆర్థిక ప్రయోజనం**

జగనన్న చేదోడు పథకం మూడో విడత నిధుల విడుదలలో భాగంగా జిల్లా నుంచి 17,245 మంది లబ్ధి పొందారని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి వివరించారు. ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.17.245 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. చేదోడు పథకం జిల్లాలో మొదటి విడతలో భాగంగా16,359 మందికి రూ.16.359 కోట్లు, రెండో విడతలో 13,331 మందికి రూ.13.331 కోట్లు, మూడో విడతలో 17,245 మందికి రూ.17.245 కోట్లు అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా రూ.17.245 కోట్ల విలువ గల మెగా చెక్కును డిప్యూటీ స్పీకర్, జడ్పీ ఛైర్మన్, కలెక్టర్, మేయర్ చేతుల మీదుగా జగనన్న చేదోడు పథక లబ్ధిదారులకు అందజేశారు.

# నవమి పీఠాధిపతి డా, ఉమర్ ఆలిషా మాతృ మూర్తి జేహర భేగం 5వ వర్ధంతి వేడుకలు



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమి పీఠాధిపతి డా, ఉమర్ ఆలిషా మాతృ మూర్తి జేహర భేగం 5వ వర్ధంతి సంధ్భంగా అజిమా జహరమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు మరియు రొట్టెలు సంస్థ అధ్యక్షులు అహ్మద్ ఆలీషా వారి సోదరులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా అహ్మద్ ఆలిషా మాట్లాడుతూ మా అమ్మ గారు మా మధ్య లేకపోయినా ఎప్పుడూ మా ఆలోచనల్లో వుంటారు ఆమే చేసిన అన్న దానం, వస్త్ర దానం మరెన్నో సేవా కార్యక్రమాలు చేశారు వాటిని కొనసాగిస్తూ అమ్మ గారు అభౌతికంగా మన మధ్యే వున్నారు అనే విధంగా అజీమా జహరమ్మ సేవా సంస్థ ద్వారా ఆమే ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశంతో ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మందికి, కాకినాడ మానసిక వికలాంగుల పాఠశాలలో పిల్లలకు మరియు శ్రావణి వృద్ధ ఆశ్రమంలో పాలు,పళ్ళు మరియు రొట్టెలు పంపిణీ చేయటం జరిగింది అని అన్నారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మోమినీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బ్రతికి ఉన్న తల్లి తండ్రులనే వృద్ధ ఆశ్రమాల్లో వేస్తున్నారు అలాంటిది ఈరోజు వారి తల్లి గారు వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పాలు,పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు అంతే కాకుండా మేము అడగగానే మినరల్ వాటర్ ప్లాంట్ ఇవ్వటం జరిగింది ప్రతీ ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రయాణం చేయాలని కోరుకుంటూ వారి సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు హుసేన్ షా, ఖలీల్ షా, బాదుషా, పీఠం సభ్యులు అల్లవరపు నగేష్, రేఖా ప్రకాష్, సానబోయిన కృష్ణ కుమార్, ఉమామహేశ్వరరావు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు రహిత సమాజానికి కృషి చేద్దాం



**విజయనగరం:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు 15 రోజులపాటు కుష్టు వ్యాధి గురించి ప్రజలలో అవగాహన కల్పించుట కొరకు" స్పర్శ్ లెప్రసీ అవగాహన ప్రచార కార్య క్రమం" నిర్వహించుట జరుగుతుందని కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు.

ఈ ప్రచార కార్యక్రమం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జాతీయ కుష్టు నివారణ డిపార్ట్మెంట్ ద్వారా ప్రజలలో కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పించుటకు, ముఖ్యంగా కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా ఉండుట తీసుకోవలసిన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తము ఈ 15 రోజులపాటు జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల ఆధ్వర్యంలో స్పెర్శ్ లెప్రసి అవగాహన కార్యక్రమం -2023 నిర్వహించుట జరుగుతుందని తెలిపారు. సోమవారం స్పందన లో అందుకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేసారు. అనంతరం ఆడిటోరియం బైట ఏర్పాటు చేసిన ప్రచార పోస్టర్ పై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు అవగాహన ప్రచార కార్యక్రమంలో అందరూ భాగస్వాములై కుష్టు రహిత సమాజం కోసం చేయి చేయి కలుపుదాం అని పిలుపు నిచ్చారు. కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమాభిమానాలు చూపిస్తూ వారిని గౌరవిద్దాం, లెప్రసితో పోరాడుదాం, కుష్టు వ్యాధిని గత చరిత్రగా మార్చేద్దాం, కుష్టు వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దాం - అనే నినాదాలతో బాధ్యత గల పౌరులు అందరూ ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ జె . రమేశ్వరీ ప్రభు పాల్గొన్నారు.

# చేదోడు లబ్దిదారులకు రూ.8.19 కోట్లు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో జగనన్న చేదోడు పథకం క్రింద 8193 మంది లబ్దిదారులకు రూ.8.19 కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేరుగా జమ చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో సోమ వారం జరిగిన జగనన్న చేదోడు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య మంత్రి పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో జరిగిన జగనన్న చేదోడు కార్యక్రమం గిరి మిత్ర సమావేశ మందిరంలో స్థానికంగా జరిగింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇందులో పాల్గొన్నారు. జిల్లాలో 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో 3036 మంది రజక లబ్దిదారులకు రూ.3.04 కోట్లు, 1150 మంది నాయీ బ్రాహ్మణ లబ్దిదారులకు రూ.1.15 కోట్లు, 4007 మంది దర్జీ లబ్దిదారులకు రూ.4 కోట్లు వెరసి 8193 మంది లబ్దిదారులకు రూ.8.19 కోట్లు జమ చేశారు. 2021 - 22 ఆర్థిక సంవత్సరంలో 2523 మంది రజక లబ్దిదా రులకు రూ.2.52 కోట్లు, 993 మంది నాయీ బ్రాహ్మణ లబ్ది దారులకు రూ.99.30 లక్షలు, 3330 మంది దర్జీ లబ్దిదా రులకు రూ.3.33 కోట్లు వెరసి 6846 మంది లబ్దిదారులకు రూ.6.85 కోట్లు జమ చేశారు. 2020 - 21 ఆర్థిక సంవత్సరంలో 2707 మంది రజక లబ్దిదారులకు రూ.2.71 కోట్లు, 1066 మంది నాయీ బ్రాహ్మణ లబ్దిదారులకు రూ.1.07 కోట్లు, 3392 మంది దర్జీ లబ్దిదారులకు రూ.3.39 కోట్లు వెరసి 7165 మంది లబ్దిదారులకు రూ.7.17 కోట్లు జమ చేశారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. లబ్దిదారులకు నమూనా చెక్కులను జిల్లా కలెక్టర్ అందించారు.ఈ కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, దాసరి కార్పొరేషన్ చైర్ పర్సన్ రమా దేవి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ జనార్ధన్, తూర్పు కాపు కార్పొరేషన్ ఎం.నాగమణి, కూరాకుల కార్పొరేషన్ డైరక్టర్ ఐ. కె. రమణమ్మ, పొందర కార్పొరేషన్ డైరెక్టర్ పి.తిరుపతి, తెలుకల కార్పొరేషన్ డైరెక్టర్ సి.హెచ్. వెంకట రమణ, కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ మెహర్ ప్రసాద్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఎస్.కృష్ణ, బిసి కార్పొరేషన్ ఏఇఓ జి.గోపి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వైసీపీ కుటుంబ సభ్యులు కీ. శే. స్వర్గీయ బత్తుల పార్వతి చిత్రపటానికి ఘనంగా నివాళులు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పురపాలక సంఘం జగన్నాధపురం ప్రాంతానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు కీర్తిశేషులు దివంగత బత్తుల సూర్యారావు అన్నయ్య కోడలు కీ, శే, బత్తుల పార్వతి ఇటీవల ప్రమాదవాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందగా ఈరోజు వారి గృహమునందు నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతి చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఐ గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించగా కుటుంబ సభ్యులు బత్తుల శ్రీదేవి, బత్తుల శ్రీనివాసరావు, బత్తుల నాగేశ్వరరావు, బత్తుల జగదీశ్వరరావు, బత్తుల చిట్టిబాబు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అలజంగి జోగారావు నీ మర్యాద పూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గత రెండేళ్ల క్రితం ఏర్పాటు అయిన 56 బీసీ కార్పొరేషన్లుకు ఇటీవలనే రెండేళ్ల పదవీకాలం పూర్తి చేసుకోవడంతో 55 బిసి కార్పొరేషన్ల పదవీకాలం మరో రెండేళ్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇటీవలనే వెలువడించిన శుభ సందర్భంగా మన పార్వతీపురం నియోజకవర్గం నుంచి రాష్ట్ర బిసి దాసరి కార్పొరేషన్కు ప్రాతినిధ్యం వహిస్తున్న చైర్ పర్సన్ శ్రీమతి డా, రంగుముద్రి రమాదేవి సోమవారం నాడు పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు నీ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్చం అందచేసి శాలువాతో ఘనంగా సత్కరించి తనకు మళ్లీ అవకాశం ఇచ్చినందుకు గాను ఎమ్మెల్యే కి అలానే వారి ద్వారా సీఎం వైయస్ జగన్ కి కృతజ్ఞతలు తెలుపుకోవడం జరిగింది.

## శారదా పీఠాధి పతిని దర్శించుకున్న మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర బి.సి సంక్షేమ, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రాఫీ, శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ ఆదివారం సాయంత్రం చినముషిడి వాడ, శారదా పీఠాదిపతి శ్రీ స్వరూపానందేంద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భముగా మంత్రి స్వామికి పండ్లు అందజేశారు. శారదా పీఠం వార్షికోత్సవాలలో భాగంగా మంత్రి స్వామిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. అంతకు ముందు మంత్రి పీఠంలో దేవతామూర్తులను దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమంలో సమాచార శాఖ జాయింట్ డైరక్టర్ వి.మణిరామ్, బి.సి సంక్షేమ అధికారిణి శ్రీదేవి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏడు శిఖరాల ఛాలెంజ్ ను సాధించిన విశాఖ యువకుడు భూపతిరాజు అన్మిష్ వర్మను అభినందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరం, పి యం పాలెంకు చెందిన భూపతిరాజు అన్మిష్ వర్మ (30) అంటార్కిటికా యొక్క ఎత్తైన పర్వతమైన మౌంట్ విన్సన్ (ఏడు శిఖరాల ఛాలెంజ్ - ప్రపంచంలోని ఏడు ఖండాలు ఉన్న ప్రతి ఖండంలో ఎత్తైన పర్వతాన్ని అధిరోహించడం) ద్వారా ఏడు శిఖరాల ఛాలెంజ్ను విజయవంతంగా పూర్తి చేసారు .

ఉదాహరణ: ఆసియాలో అత్యంత ఎత్తైన పర్వతం ఎవరెస్ట్ కూడా అదొరోహించడం . అన్మిష్ వర్మ వందల కిలోమీటర్ల స్కీయింగ్ ద్వారా ప్రపంచం చివర దక్షిణ ధృవానికి చేరుకున్నాడని, ప్రపంచంలోని కొద్దిమంది మాత్రమే ఈ సవాలును సాధించారని జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. ఈనెల 22న అంటార్కిటికా లోని మౌంట్ విన్సన్ ను అధిరోహించి ఆరుదైన ఘనతను సాధించారని అన్నారు. ఈ ఘనతను సాధించిన భూపతిరాజు అన్మిష్ వర్మ సోమవారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ను కలిశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ భూపతిరాజు అన్మిష్ వర్మకు అభినందనలు తెలియజేసి సన్మానించారు.

## చట్ట వ్యతిరేకంగా టోల్గేట్ వసూళ్లు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): చట్టవ్యతిరేకంగా టోల్ గేట్ ఫీజులు వసూళ్ళు చేస్తున్న వారిపై చర్యలు చేపట్టండి పార్వతీపురం పట్టణ పౌర సంక్షేమ సంఘం డిమాండ్.

స్పందనలో ఐటిడీఏ పీఓ సి. విష్ణుచరణ్ కి వినతి. పార్వతీపురం మన్యం జిల్లా,సీతానగరం మండలం, గుచ్చిమి జోగింపేటక గ్రామాలకు దగ్గరలో ఒకప్రవేటు వ్యక్తి కొంతస్థలంలో సిమ్మింగ్ పూల్ రైన్ డాన్స్ కొన్నిగదులు నిర్మానాలు చేసి అహ్లాదం ఆనందం అనేవాటికి అక్కడికి వెళ్ళేవారిదగ్గరనుంచి డబ్బులు వసూళ్ళు చేస్తున్నారు.ఆ దగ్గరలోనే ప్రవేటువాళ్ళ రిసార్ట్ ఉన్నాయి, వ్యక్తులు స్థలాలు ఉన్నాయి,వ్యక్తుగత చెట్లు ఉన్నాయి, ప్రభుత్వ భూములు ఉన్నాయి. లోపలికి వెళ్ళాలంటే టోల్ గేట్ ఒకటి పెట్టారు 20 రూపాయలు ఎంట్రీఫీజు ఇస్తేనే లోపలికి పంపిస్తున్నారు. ఆనందం కోసం ఏర్పాటు చేసుకున్న స్థలానికి చట్టబద్దత ఉంటే చుట్టూ కంచెవేసుకొని వారి స్థలానికి టోల్ గేటు పెట్టుకొని ఎంట్రీఫీజు వసూళ్ళు చేసుకుంటే తప్పేమిలేదు. ప్రభుత్వ భూములకు, ప్రవేటువ్యక్తుల ఆస్థులకు వెళ్ళేమార్గానికి టోల్ గేటు పెట్టడం సమజసం కాదు!పైగా ఆ ప్రాంతములో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసారని వదంతులు ఉన్నాయి.లిదీనిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని సీతానగరం మండల రెవిన్యు డిపార్ట్ మెంటువారిని, పోలీసు డిపార్ట్ మెంటు వారిని కోరుతున్నాను.

## అన్నవరం వద్ద ఓబరాయ్ గ్రూప్ కి 40 ఎకరాల పర్యాటక శాఖ స్థలం కేటాయింపు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భీమునిపట్నం మండలం అన్నవరం గ్రామ పంచాయితీ వద్ద ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ కు గల 40 ఎకరాల స్థలాన్ని ఓబరాయ్ %ప్రతీశీబజా% ఆఫ్ కంపెనీ కి లీజ్ కమ్ రెంట్ ప్రాతిపదికన కేటాయించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా ఆదివారం నాడు సదరు స్థలాన్ని ఓబరాయ్ గ్రూప్ ముఖ్య కార్య నిర్వహణాధికారి శ్రీ విక్రమ్ ఓబరాయ్, సంస్థ కార్పొరేట్ వ్యవహారాల ప్రెసిడెంట్ శ్రీ రాజారామన్ శంకర్, ముఖ్య ఆర్థిక నిర్వహణాధికారి శ్రీ కల్లోల్ కుందు లతో కలసి సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మల్లిఖార్జున మాట్లాడుతూ పర్యాటక రంగ పరంగా విశాఖపట్నం యొక్క ప్రాధాన్యతని, రాబోయే కాలంలో విశాఖలో జరగనున్న పలు ప్రభుత్వ ప్రాజెక్టులను గురించి వారికి ఒక ప్రజెంటేషన్ రూపంలో సవివరంగా వివరించారు. సదరు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ఎక్జిక్యూటివ్ డైరక్టర్ శీ మల్ రెడ్డి , విశాఖపట్నం పర్యాటక శాఖ రీజనల్ డైరక్టర్ శ్రీ శ్రీనివాస్ పాణి, భీమిలి ఆర్.డి.ఓ భాస్కర్ రెడ్డి, మండల తాహసిల్దార్ మరియు ఇతర పర్యాటక శాఖ మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజంగా తీర్చి దిద్దాలి




పార్వతీపురం,సీతానగరం, (విశాఖ సమాచారమ్): కుష్టు వ్యాధి రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ( డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మండలంలో బూర్జ గ్రామం , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య సిబ్బంది నిర్వహించిన స్పర్శ - కుష్టు వ్యాది అవగాహన కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. కుష్టు వ్యాధిని పూర్తి స్థాయిలో నిర్మూలనలో బాగంగా ఈ నెల 30 నుండి వచ్చే నెల 13 వ తారీఖు వరకు వైద్యారోగ్య శాఖ సూచనలు మేరకు వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు కుష్టు వ్యాది ముఖ్యంగా దగ్గడం , తుమ్మడం ద్వారా వ్యాధిగ్రస్తుల నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుందని కొన్ని ప్రాథమిక లక్షణాలు ద్వారా ఈ వ్యాది ముందుగానే గుర్తించి , ట్రీట్మెంట్ ఇవ్వడం ద్వారా కుష్టు వ్యాది బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని సూచించారు.చర్మంపై స్పర్శ లేని పాలిపోయిన మరియు ఎరుపు రంగు మచ్చలు , నూనె రాసి నట్లు మెరుస్తూ కొంచెం దళసరిగా ఉన్న చర్మం , చేతులు ,పాదాలు , నరాలు తిమ్మిర్లు గా అనిపించడం , చెవి తమ్మెలు మందంగా మారిపోవడం , కను బొమ్మలు వెంట్రుకలు రాలిపోవడం , చల్లని , వేడి వస్తువుల స్పర్శ తెలియకపోవడం , చర్మం మీద ముఖ్యంగా వీపు , కాళ్ళు చేతులు మీద గుత్తులుగా కాయలు ఏర్పడటం మొదలగు లక్షణాల ద్వారా గుర్తించవచ్చని అన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని పలు అంశాలపై డాక్టర్ జగన్మోహన్ అవగాహన కల్పించి సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు రక్త హీనత వాటి నివారణ చర్యలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ హేమాక్షి , ప్రధానోపాధ్యాయులు ఎమ్. సన్యాసినాయుడు , సూపర్ వైజర్ వరలక్ష్మి , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయం కీ భారీ విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో గల తోటకూర పాలెం గ్రామం లో ఈరోజు నూతన రామాలయం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం కీ చోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు హాజరయ్యారు. రామాలయం కీ విరాళం రూపం లో 1లక్ష రూపాయలు కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజన్న కొండనాయుడు, 28 గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## యూకే ప్రధాని బోరిస్ జాన్సన్ కు రష్యా అధ్యక్షుడు పుతిన్ గట్టి వార్నింగ్



న్యూఢిల్లీ: ఉక్రెయిన్ యూరోపియన్ యూనియన్.. నాటోలో చేరేందుకు యత్నించడంపై రష్యా తొలి నుంచి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తమ మాటను పెడచెవిన పెట్టిన ఉక్రెయిన్ రష్యా గత ఏడాది ఫిబ్రవరిలో దండయాత్రకు దిగిన సంగతి తెల్సిందే. అయితే రష్యా ఉక్రెయిన్ పై యుద్ధానికి ముందు నాటి యూకే ప్రధాని బోరిస్ జాన్సన్ కు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

ఈ విషయాన్ని బోరిస్ జాన్సన్ తాజాగా వెల్లడించినట్లు బీబీసీ ఓ డాక్యుమెంటరీని ప్రసారం చేసింది. దీంతో ఈ విషయం వైరల్ గా మారడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఫిబ్రవరి 24న ఉక్రెయిన్ పై రష్యా దాడికి ముందు తన కార్యాలయానికి ఒక ఫోన్ కాల్ వచ్చిందని బోరిస్ జాన్సన్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఫోన్లో తనతో మాట్లాడిన పుతిన్ బెదిరింపు ధోరణిలో మాట్లాడినట్లు పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది.బోరిస్ మిమ్మల్ని గాయపర్చడం తమ ఉద్దేశం కాదని.. అయితే మీపై మిస్సైల్ దాడి తప్పదని.. అందుకు తమకు ఒక్క నిమిషం కూడా పట్టదని పుతిన్ బోరిస్ కు వార్నింగ్ ఇచ్చినట్టు బీబీసీ తన డాక్యుమెంటరీలో ప్రసారం చేసింది. ఇదే సమయంలో ఉక్రెయిన్ నాటోలో చేరే వ్యవహారంపై ఇరువురి మధ్య హాట్ హాట్ గా డిస్కషన్ నడిచింది. ఆ సమయంలో బోరిస్ చాలా సహనంగా వ్యవహరించినట్లు గుర్తు చేసుకున్నారు.

కాగా ఉక్రెయిన్ పై రష్యా దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండించిన పాశ్చాత్య దేశల నేతల్లో బోరిస్ సైతం ఉన్నారు. ఈ ఘటన జరిగిన కొన్నాళ్లకు బోరిస్ జాన్సన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్ లో ప్రత్యక్షమై అందరినీ ఆశ్చర్య పరిచారు. అయితే ఉక్రెయిన్ పై రష్యా దాడి చేసిన యూకే సహా యూరోపియన్ దేశాలు ఆ దేశంపై కఠిన ఆంక్షలకు దిగిన సంగతి తెల్సిందే.

మరోవైపు బ్రిటన్లో ఆర్థిక మాంద్యం.. రాజకీయ సంక్షోభం తదితర నేపథ్యంలోనే బోరిస్ జాన్సన్ తన పదవీ రాజీనామా సైతం చేయాల్సి వచ్చింది. రష్యా ఉక్రెయిన్ వార్ నేపథ్యంలో బ్రిటన్ సహా నాటో దేశాలు పరోక్షంగా ఉక్రెయిన్ కు మద్దతు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఉక్రెయిన్ సైతం రష్యాకు ధీటుగా జవాబు చెబుతుంది. ఏది ఏమైనా ఒక దేశ ప్రధానిని మరో దేశ అధ్యక్షుడు ఫోన్లో బెదిరించడం మాత్రం ఒకింత ఆశ్చర్యాన్ని కలుగజేస్తుంది.

## ఏపీ నూతన డీజీపీగా సునీల్ కుమార్..?



అమరావతి: ఏపీలో అనుకున్నదే జరిగింది. నిన్న మొన్నటి వరకు సీఎం జగన్ కనుసన్నల్లో పనిచేశారనే విమర్శలు ఎదుర్కొన్న సిఐడీ మాజీ చీఫ్.. సునీల్ కుమార్ విషయంలో తాజాగా తాడేపల్లి వర్గాలు సంచలన వార్తలను లీకు చేశాయి. ఈ రోజు లేదా రేపట్లో.. ఆయనను రాష్ట్ర డీజీపీగా ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని తెలిపాయి. ఇటీవల.. అనూహ్యంగా సునీల్ కుమార్ను సిఐడీ విభాగం నుంచి తప్పిస్తూ.. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అయితే దీనిపై అనేక ఊహాగానాలు వచ్చాయి. ఆయన పనితీరుపై జగన్ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని.. అందుకే ఆయనను తప్పించారని పేర్కొన్నాయి. అంతేకాదు.. జరిగిన బదిలీతీరు కూడా అలానే సాగింది. రాత్రికి రాత్రి.. అనూహ్యంగా సునీల్కుమార్ను సిఐడీ చీఫ్ పదవి నుంచి తప్పించారు. ఆ వెంటనే ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వకుండానే పక్కన పెట్టి.. డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని సూచించారు. దీంతో సునీల్కు సీఎంకు మధ్య చెడిందని సహజంగానే ఓ వర్గం ప్రచారం చేసింది.కానీ తాజాగా తాడేపల్లి వర్గాలు మీడియాకు ఇచ్చిన లీకుల ప్రకారం.. సునీల్ కుమార్ను డీజీపీగా నియమిం చనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం డీజీపీగా ఉన్న కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డిపై సీఎంజగన్ కొన్నాళ్లుగా అసంతృప్తితో ఉన్నారు. సొంత జిల్లాకు చెందిన అధికారి కావడంతో బహిరంగంగా విమర్శలు చేయించక పోయినా.. ఆయనను తప్పించాలని చూస్తున్నారని కొన్నిరోజులుగా చర్చ అయితే నడుస్తోంది.టీడీపీ దూకుడు.. జనసేనాని ఫైర్ను నియంత్రించడంలో ప్రస్తుత డీజీపీ విఫలమయ్యారనివైసీపీ నాయకు లు కూడా అంతర్గత సంభాషణల్లో పేర్కొంటున్నారు. పైగా ఎన్నికల సీజన్ కూడా వచ్చేయడంతో వచ్చే ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపగలిగే అధికారి అవసరమని కూడా నాయకులు చెబుతూఊ వస్తున్నారు. ఈ క్రమలోనే తాజాగా సునీల్ కుమార్ను డీజీపీగా నియమించనున్నారనే వార్తలకు బలం చేకూరుతోంది.

# రాగి పాత్రలో నీరు తాగే అలవాటు ఉందా..?



రాగి పాత్రలోని నీరు ఆరోగ్యానికి మేలు చేస్తాయని మనకు తెలుసు. రాగి పాత్రలోని పోషకాలు నీటిలోకి చేరి.. అవి శరీరంలోని ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాతో పోరాడి ఎలాంటి అనారోగ్యాలు రాకుండా రక్షిస్తాయి. రాగిలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. రాగి పాత్రలో నీరు తాగడం వల్ల.. లివర్, కిడ్నీల పనితీరు మెరుగుపడి శరీరంలోని వ్యర్థాలు బయటికి వెళ్లిపోతాయి. బరువు తగ్గాలనుకునేవారు రాగిపాత్రలో నీరు తాగితే మంచిది. శరీరంలో పేరుకుపోయిన కొవ్వును విచ్ఛిన్నం చేసే గుణాలు కాపర్‌లో అధికంగా ఉంటాయి. మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలు తగ్గి బీపీ, హార్ట్‌బీట్ అదుపులో ఉండాలన్నా, గుండె జబ్బులకు దూరంగా ఉండాలన్నా అది కాపర్ వల్లే సాధ్యమవుతుందని అమెరికన్ క్యాన్సర్ సొసైటీ వెల్లడించింది. రాగి పాత్రలో నీరు తాగడం వల్ల ప్రయోజనాలు తెలుసుకుని ప్రస్తుతం చాలా మంది రాగి బాటిళ్లలో నీళ్లు తాగుతున్నారు. ఆఫీసులకు, పాఠశాలలకు.. కాపర్ బాటిల్స్ క్యారీ చేస్తున్నారు.

ప్రముఖ పోషకాహార నిపుణురాలు కిరణ్ కుక్రేజా రాగి బాటిల్/పాత్రలో ఉంచిన నీటిని సరైన పద్ధతిలో తాగితేనే.. శరీరానికి మేలు జరుగుతుందని అన్నారు. రాగి పాత్ర/ సీసాలో నీరు తాగే అలవాటు ఉంటే.. 3 రకాల తప్పులను నివారించాలని సూచించారు. లేకపోతే.. దుష్ప్రభావాలు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు.

**రోజంతా.. ఆ నీళ్లే తాగొద్దు..** మీరు రోజంతా రాగి సీసాలో/ పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లు తాగుతుంటే.. కాపర్ టక్సిసిటీ అయ్యే ప్రమాదం ఉందని కిరణ్ కుక్రేజా అన్నారు. దీని కారణంగా.. వికారం, మైకం, కడుపు నొప్పి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. లివర్, కిడ్నీల వైఫల్యానికి దారితీస్తుంది. రాగి అధిక మొత్తంలో నీటిలో చేరితే.. అది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.

**ఇవి కలపొద్దు..** చాలా మంది.. ఆరోగ్యానికి మంచిదనే ఉద్దేశంలో ఉదయాన్నే ఖాళీ కడుపుతో నిమ్మరసం, తేనె కలిపిన నీళ్లు తాగుతుంటారు. కానీ, రాగి పాత్ర/సీసాలో నిల్వ ఉంచిన నీటిలో నిమ్మరసం, తేనె మిక్స్ చేసుకుని తాగకూడదని కిరణ్ కుక్రేజా అన్నారు. నిమ్మరసంలోని యాసిడ్.. కాపర్‌తో రియాక్ట్ అవుతుంది. దిని కారణంగా.. కడుపు నొప్పి, ఎసిడిటీ, వాంతులు అవుతాయి.

**కాపర్ బాటిల్‌ను రోజు శుభ్రం చేయవద్దు..** రాగి పాత్రలను రోజూ శుభ్రం చేయకూడదని కిరణ్ కుక్రేజా అన్నారు. రోజూ బాటిల్ శుభ్రం చేస్తే.. దానిలోని ప్రయోజనకరమైన లక్షణాలు తగ్గుతాయి. రోజూ దాన్ని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. నెలకొసారి ఉప్పు, నిమ్మరసం వేసి శుభ్రం చేసుకోండి.

# విటమిన్ బి12 కేవలం చేపలు, మాంసంలోనే కాదు..ఈ పదార్థాల్లో కూడా పుష్కలం




శరీరానికి కావల్సిన అతి ముఖ్యమైన విటమిన్..బి12. వివిధ రకాల అనారోగ్య సమస్యలు దరిచేరకుండా చేస్తుంది. కేవలం నాన్ వెజిటేరియన్ ఆహారంలోనే విటమిన్ బి12 ఉంటుందనేది ఎక్కువమంది అభిప్రాయం. అయితే శాకాహారంలో కూడా విటమిన్ బి12 లభ్యమౌతుంది.

విటమిన్ బి 12 అనేది శరీరానికి చాలా అవసరం. మెదడు, గుండె రెండింటికీ ఇది మంచిది. విటమిన్ బి 12 తెల్ల రక్తకణాలు, ఎర్ర రక్తకణాలకు చాలా అవసరం. విటమిన్ బి12 లోపిస్తే..పలు వ్యాధుల ముప్పు వెంటాడుతుంది. విటమిన్ బి12 లోపంతో రక్త, మెదడు పనితీరు రెండూ బలహీనమౌతాయి. రోజుకు 2.4 నుంచి 2.6 మైక్రోగ్రాముల విటమిన్ బి12 అవసరం. అయితే కొన్ని రకాల ఆహార పదార్థాలతోనే విటమిన్ బి12 లోపాన్ని సరిచేయవచ్చు.

**పాలు, పాల ఉత్పత్తులు:** పాలు, పెరుగుతో తయారయ్యే పదార్థాల్లో విటమిన్ బి12 పెద్ద ఎత్తున ఉంటుంది. పెరుగు, పన్నీర్ వంటి పాల ఉత్పత్తుల్ని డైట్‌లో భాగంగా చేసుకుంటే విటమిన్ బి12 లోపాన్ని దూరం చేయవచ్చు. ఇవి ప్రోటీన్లు, కాల్షియంలతో నిండి ఉంటాయి. ఆరోగ్యానికి ప్రయోజనం కల్గిస్తాయి.

**సాల్మన్, ట్యూనా:** ట్యూనా, సాల్మన్ చేపల్లో విటమిన్ బి12 పెద్దమొత్తంలో ఉంటుంది. ఇందులో విటమిన్ బి12 సమృద్ధిగా లభిస్తుంది దీంతోపాటు విటమిన్ ఇ, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. మాంసాహారం విటమిన్ బి12కు కీలక ప్రత్యామ్నాయం.

**ఓట్స్:** చాలామంది బరువు తగ్గించేందుకు ఓట్స్ తింటుంటారు. కానీ ఇందులో ఇతర చాలా పోషకాలుంటాయి. ఓట్స్‌లో విటమిన్ బి12 పెద్దమొత్తంలోనే ఉంటుంది. ఆరోగ్యానికి లాభం చేకూరుస్తుంది.

**కూరగాయలు:** కొన్ని కూరగాయల్లో విటమిన్ బి12 పుష్కలంగా లభిస్తుంది. బ్రోకలీలో విటమిన్ బి12 ఎక్కువగా లభిస్తుంది. ఇందులో విటమిన్ బి9 కూడా ఉంటుంది. ఇది కాకుండా మష్రూమ్ కూడా విటమిన్ బి12కు మంచి సోర్స్.

**సోయాబీన్:** సోయాబీన్స్‌లో పోషకాలు చాలా ఎక్కువ. సోయాబీన్స్‌తో తయారయ్యే పదార్థాలను డైట్‌లో భాగంగా చేసుకుంటే విటమిన్ బి12 లోపాన్ని సరిచేయవచ్చు. సోయా చంక్స్, సోయా మిల్క్, సోయాబీన్ స్ప్రౌట్స్ రూపంలో తీసుకోవచ్చు.

**గుడ్లు:** గుడ్లలో విటమిన్ బి12 పుష్కలంగా ఉంటుంది. చాలామంది గుడ్లు తినడాన్ని ఇష్టపడరు. కానీ విటమిన్ బి12 పుష్కలంగా ఉండటంతో రోజూ క్రమం తప్పకుండా తింటే మంచి ఫలితాలుంటాయి.

# యాపిల్స్ ఎక్కువగా తింటే అంతే సంగతి



ప్రతి రోజూ ఒక యాపిల్ తింటే ఆరోగ్యంగా ఉంటామని వైద్యులు చెబుతుంటారు. ఎందుకంటే ఇందులో ఫైబర్, విటమిన్ సి, పొటాషియం వంటి ఎన్నో అద్భుతమైన పోషకాలు ఉంటాయి. ఇవీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ప్రస్తుత రోజుల్లో యాపిల్స్ తినేవారు సంఖ్య రోజురోజూకు పెరుగుతుంది. రోజూ ఓ యాపిల్ తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన పనిలేదని అంటూ ఉంటారు. అయితే వీటిని ఎక్కువగా తినడం కూడా ప్రమాదమే.

యాపిల్ తినడం వల్ల వచ్చే సమస్యలు

యాపిల్స్ ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది.

యాపిల్స్ అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల మీ జీర్ణక్రియ దెబ్బతినవచ్చు.

యాపిల్స్ ఫైబర్ ఎక్కువ ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఉదర సంబంధిత వ్యాధులు తలెత్తుతాయి.

యాపిల్స్ రెండు కంటే ఎక్కువ తీసుకుంటే మీ దంతాలు కూడా దెబ్బతినే అవకాశం ఉంది.

యాపిల్స్ భారీ మొత్తంలో తీసుకోవడం వల్ల మీ శరీరంలోని చక్కెర స్థాయిలు పడిపోతాయి.

# 24 గంటల తరబడి తేనెలో నానబెట్టిన ఉల్లిపాయలు తింటే కలిగే లాభాలు ఏమిటో తెలుసా?



ఉల్లిపాయలు గొప్ప ఆహారం. దీన్ని మనం రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తి చాలా రెట్లు పెరుగుతుంది. దీన్ని ఆహారంలో కలిపితే సరిపోదు, బాగా నమలాలి, ప్లేట్‌లో నుంచి తీయకూడదు.

నిన్నా, ఈరోజు కాదు, ప్రాచీన కాలం నుంచి ఔషధంగా ఉపయోగించే తేనె గొప్ప ఆహారం. ఆరోగ్యం మరియు అందం కోసం తేనెను ఉపయోగిస్తారు. గొప్ప ఔషధ గుణాలున్న ఈ రెండిటిని కలిపి తయారు చేసిన ఈ సిరప్‌ను ఎలా తయారు చేయాలి మరియు దాని వల్ల కలిగే లాభాలు ఏమిటి? ఇక్కడ తెలుసుకుందాం.

**కావలసినవి:** ఉల్లిపాయలు, తేనె,

**తయారు చేయు విధానం!** ఉల్లిపాయను సన్నగా కట్ చేసుకోవాలి.

ప్రతి ఉల్లిపాయ ముక్క మధ్యలో తేనె కొద్దిగా వేసి వాటిని ఒకదానిపై ఒకటి పొరలుగా వేయండి.

తేనెలో నానబెట్టిన ఈ ఉల్లిపాయను ఒక గిన్నె/కప్పులో వేసి 24 గంటలు నానబెట్టండి.

మరుసటి రోజు గిన్నెలో కలిపిన వాటర్ సిరప్ తీసుకుని విడిగా ఉంచుకోవాలి.

**లాభాలు!** ఉల్లిపాయ తేనె సిరప్ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

జ్వరం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

నిద్రలేమి రుగ్మతను సరిచేస్తుంది.

జలుబు నుండి ఉపశమనం కలిగిస్తుంది.

కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుంది.

మధుమేహం పెరగకుండా నియంత్రిస్తుంది.

రక్త ప్రసరణను క్రమబద్ధీకరిస్తుంది మరియు రక్తాన్ని శుభ్రపరుస్తుంది.

జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది.

ఇది అద్భుతమైన క్రిమిసంహారక మందు.

శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడంలో సహాయపడుతుంది.

యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి.

అలాగే, ఈ ఉల్లిపాయ-తేనె సిరప్‌లో విటమిన్లు A, B, B2, B3, B5, C, E మరియు J ఉన్నాయి.

**దగ్గు!** దగ్గుకు ఇది అద్భుతమైన హోం రెమెడీ. దగ్గుతో బాధపడేవారు ఈ స్రావాన్ని ఒక టీస్పూన్ తీసుకుంటే మంచి ఉపశమనం లభిస్తుంది.

**ఒక చల్లని!** జలుబు మొదటి దశలో ఈ ఉల్లిపాయ మరియు తేనె సిరప్‌లో సగం లేదా ఒక టీస్పూన్ తీసుకోండి. దీన్ని రోజుకు 3-4 సార్లు తీసుకోవడం వల్ల జలుబు పుండ్లు నుండి త్వరగా ఉపశమనం పొందవచ్చు. ఒక చల్లని!

గడువు తీరిపోతుందా? ఈ సిరప్‌ను ఫ్రిజ్‌లో రెండు వారాల నుండి ఒక నెల వరకు ఉపయోగించవచ్చు. మరియు దాని తయారీ విధానం చాలా సులభం కనుక, అవసరానికి అనుగుణంగా సరైన పరిమాణంలో తయారు చేయడం ఉత్తమం.

రుచికరమైన! ఇతర జ్వరం, జలుబు నివారణల వలె ఇది చేదు లేదా. తేనె ఈ సిరప్ యొక్క రుచిని సున్నితంగా ఉంచుతుంది, కాబట్టి చిన్న పిల్లలు కూడా దీన్ని ఇష్టపడతారు. అలాగే ఆరోగ్యం మెరుగై జ్వరం, జలుబు త్వరగా నయమవుతాయి.

బహుశా మీరు రాత్రంతా వేచి ఉండలేరు, మీకు అత్యవసరంగా అవసరమైతే, మీరు దానిని 5-10 నిమిషాలు వేడి చేసి, చల్లబరచండి మరియు పడుకునే ముందు త్రాగాలి. ఇది ఉదయం పూట కాస్త రిలాక్స్‌గా ఉండటానికి సహాయపడుతుంది. 24 గంటల పాటు నానబెట్టడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

# కొబ్బరినూనెతో ఊబకాయానికి చెక్.. అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!



నిజ జీవితంలో చాలామంది అనేక రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, ఒళ్ళు నొప్పులు ఇలా రకరకాల నొప్పులతో, శరీరం వాపులతో బాధపడుతున్న వారు ఎంతో మంది ఉన్నారు. ఇక అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారైతే 70 నుంచి 80 శాతం మంది ఉన్నారు. ఇక వారందరూ తమ అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. రకరకాల మసాజ్ ఆయిల్స్ వాడుతున్నారు.

ఎన్నో రోగాలను నయం చేసే గొప్ప గుణాలున్న నూనె కొబ్బరి నూనె అయితే మనకందరికీ ఈజీగా దొరికే, ప్రతి ఒకరి ఇంట్లోను కచ్చితంగా ఉండే కొబ్బరి నూనె చాలా అనారోగ్య సమస్యలను తగ్గించడంలో కీలక భూమిక పోషిస్తుంది. కొబ్బరినూనె మనుషుల ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రకృతి ప్రసాదించిన వర ప్రదాయిని. కొబ్బరినూనె ఎన్నో రోగాలను నయం చేసే గొప్ప గుణాలున్న నూనె. మన శరీరంలో వాపులు, నొప్పులు తగ్గడానికి, శరీరంలో పేరుకుపోయిన కొవ్వును తగ్గించడానికి, ఊబకాయం బాధితులకు కొబ్బరి నూనె ఒక దివ్య ఔషధం అని చెప్పాలి.

ఉదయం పూట రెండు స్పూన్ల కొబ్బరి నూనె తాగితే జరిగేదిదే ఇక కొబ్బరి నూనెను క్రమం తప్పకుండా ఎలా ఉపయోగించినా మెరుగైన ఫలితం ఉంటుంది. ప్రతిరోజు ఉదయం పూట రెండు స్పూన్ల కొబ్బరి నూనె తాగితే అనేక అనారోగ్య సమస్యలు మటుమాయమవుతాయని ఆరోగ్య చెబుతున్నారు. అంతే కాదు ఒక స్పూన్ కొబ్బరి నూనెను మనం వండుకునే అన్నంలో వేసి వండుకున్నట్లయితే కొబ్బరి నూనెలో ఉండే మంచి కొవ్వు పదార్థాలు మనం అన్నం తిన్న సమయంలో మన ఆకలిని తగ్గించడానికి ఉపయోగపడతాయని చెబుతున్నారు.

బరువు తగ్గించటంలో కొబ్బరినూనె ఎలా పని చేస్తుందంటే ప్రతిరోజు మన ఇంట్లో వండుకునే ఆహార పదార్థాలను కొద్దిగా కొబ్బరి నూనె చేర్చి వంట చేసుకుంటే పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు త్వరగా తగ్గిపోతుందని చెబుతున్నారు. అంతే కాదు కొద్దిగా తేనె, కొబ్బరి నూనె, నిమ్మరసం కలిపి తీసుకుంటే కూడా మంచి ఫలితాలు ఉంటాయని శరీర బరువు తగ్గించడంలో కొబ్బరి నూనె ఎంతగానో దోహదం చేస్తుందని చెబుతున్నారు. ఇక కొబ్బరి నూనెను కొద్దిగా వేడిచేసి వాపులు, నొప్పులు ఉన్నచోట రాసి మర్దన చేసినట్లయితే నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుందని కూడా చెబుతున్నారు.

చర్మ సౌందర్యానికి కొబ్బరినూనె కొబ్బరి నూనె తలకి రాసుకుని మర్దన చేసుకోవడం వల్ల శరీర హార్మోన్ల అసమతుల్యత తగ్గుతుందని, మానసిక ఇబ్బందులు తగ్గి ఆరోగ్యంగా ఉంటామని చెబుతున్నారు. మన జుట్టు ఆరోగ్యంగా పెరగటంలో కూడా కొబ్బరి నూనె దోహదం చేస్తుందని అంటున్నారు. కొబ్బరి నూనె చర్మ సౌందర్యానికి మేలు చేస్తుందని, కొబ్బరి నూనె పెదాలకు లిప్ బామ్ లాగా పనిచేస్తుందని, కొబ్బరి నూనె కారణంగా చర్మం ఆరోగ్యంగా ఉంటుందని చెబుతున్నారు.

కొబ్బరినూనెలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు చర్మం పొడిబారకుండా కాపాడతాయని, మంచి మాయిశ్చరైజర్ లా పని చేస్తుందని అంటున్నారు. చుండ్రు, జుట్టు పొడి బారటం వంటి సమస్యలను కూడా కొబ్బరి నూనె తగ్గిస్తుందని అంటున్నారు. కొబ్బరినూనెలో ఉండే శరీరానికి మేలు చేసే గుణాలు అన్నీ ఇన్నీ కావని, ప్రతీ రోజు కొబ్బరి నూనె వినియోగంతో అద్భుతమైన ఫలితాలు ఉంటాయని అంటున్నారు.

# పచ్చి బొప్పాయి తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలిస్తే షాక్ అవుతారు..!



బొప్పాయి పండు వల్ల ఆరోగ్యానికి ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో.. అదే విధంగా పచ్చి బొప్పాయి వల్ల కూడా అన్నే ఉపయోగాలు ఉన్నాయి. పచ్చి బొప్పాయిలో మెగ్నీషియం, పొటాషియం మరియు విటమిన్లు (%రా, జ, జు% మరియు %దీ%) పుష్కలంగా ఉంటాయి. దీనిలో ఇంకా ఎంజైమ్‌లు మరియు ఫైటోన్యూట్రియెంట్‌లు కూడా ఉంటాయి. ఇది మీరు ఆరోగ్యంగా మరియు ఫిట్‌గా ఉండటానికి అద్భుతంగా సహాయపడుతుంది.

**పచ్చి బొప్పాయి ప్రయోజనాలు**

పచ్చి బొప్పాయి తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీనిలో ఉండే పాపైన్ అనే ఎంజైమ్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. పచ్చి బొప్పాయి శరీరాన్ని క్లీన్‌గా ఉంచుతుంది. మీరు బరువు తగ్గడంలో పచ్చి బొప్పాయి సహాయపడుతుంది. ఇందులో ఉండే పాపయిన్ మరియు చైమోపైన్ అనే ఎంజైమ్‌లు కొవ్వు కరిగించడంలో బాగా సహకరిస్తాయి. అయితే ఈ పండును ఉదయాన్నే తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

ఇంకా పచ్చి బొప్పాయి చికాకు లేదా ఇన్ఫెక్షన్‌ల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ముఖ్యంగా వాపు, గొంతు ఇన్ఫెక్షన్లు మరియు శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల బారి నుండి మనల్ని కాపాడుతుంది. ఇది ఊపిరితిత్తులు మంట నుండి కోలుకోవడానికి సహాయపడుతుంది. పచ్చి బొప్పాయిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఇది పెద్దప్రేగును శుభ్రపరచడంలో సహాయపడుతుంది. పచ్చి బొప్పాయిలో ప్రోటీజ్ ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవీ గాయాలు త్వరగా మానడంలో అద్భుతంగా పనిచేస్తాయి.

# షుగర్ లెవల్స్ అమాంతంగా పడిపోతే.. ఏమి చేయాలి..?



షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. ఇన్సులిన్‌పై ఆధారపడుతుంటారు. కానీ, కొన్ని సందర్భాల్లో బ్లడ్ షుగర్ లెవల్స్ అమాంతంగా పడిపోతూ ఉంటాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తక్కువగా ఉండడాన్ని 'తక్కువ హైపోగ్లైసీమియా అంటారు. శరీరంలో గ్లూకోజ్ స్థాయి 70 ఎంజి/డిఎల్ కంటే తక్కువగా ఉంటే దాన్ని లో బ్లడ్ షుగర్ లెవల్ అంటారు. టైప్ 1 డయాబెటిక్ పేషెంట్స్‌లో హైపోగ్లైసీమియా ఎక్కువగా కనిపిస్తుంది. తరచుగా, మీరు ఎక్కువ ఇన్సులిన్ తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గే అవకాశం ఉంది. డయాబెటిస్ లేని వారిలో హైపోగ్లైసీమియా చాలా అరుదుగా కనిపిస్తుంది. సమయానికి బ్లడ్ షుగర్ లెవల్స్ సాధారణ స్థాయికి తీసుకురాకపోతే.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. హైపోగ్లైసీమియా కారణంగా.. కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాల్లో మరణం సభవిస్తుంది.

**ఈ లక్షణాలు కనిపిస్తాయి..** శరీరంలో చక్కెర స్థాయి 70mg/dl కంటే తక్కువగా ఉంటే.. హైపోగ్లైసీమియా అంటారు. ఈ సమయంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.

చెమట ఎక్కువగా పట్టడం, సడెన్‌గా చలివేయడం, చేతులు వణకడం, చర్మం పసుపు రంగులోకి మారుతుంది. హార్ట్ బీట్ పెరుగుతుంది. మూర్ఛపోవడం, గందరగోళంగా ఉంటుంది. కళ్లు తిరిగిపడిపోవడం, శ్వాస ఆడకపోవడం, ఆకలిగా అనిపించడం.?

**సాధారణ స్థితికి ఎలా తీసుకురావాలి..?**

మీరు హైపోగ్లైసీమియా లక్షణాలను గుర్తిస్తే.. ఇంట్లోనే సులభంగా మీ రక్తంలో చక్కెర స్థాయిలను సాధారణ సిత్థికి తీసుకురావచ్చు. హైపోగ్లైసీమియాను అధిగమించడానికి అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ 15-15 రూల్‌ను సిఫార్సు చేసింది.

రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి.. 15 గ్రాముల ఫాస్ట్ యాక్టింగ్ కార్బ్స్ తీసుకోవాలి. ప్రొటీన్, ఫ్యాట్‌లేని తీపి పదార్థాలు.. శరీరంలో వెంటనే చక్కెరగా మారతాయి. కూల్ డ్రింక్స్, తేనె, స్వీట్స్ ఏదైనా తీసుకోవచ్చు. యాపిల్, ఆరెంజ్ జ్యూస్ కూడా తాగొచ్చు. వీటిలో కొంచెం చక్కెర కలపవచ్చు. హైపోగ్లైసీమియాతో బాధపడేవారికి బ్రెడ్ జామ్ కూడా ఇవ్వచ్చు. మీకు స్వీట్స్ దొరకకపోతే.. పంచదార నీళ్లు కూడా ఇవ్వచ్చు. మళ్లీ 15 నిమిషాల తర్వతా.. బ్లడ్ షుగర్ లెవల్స్ చెక్ చేసుకోండి. ఇప్పటికీ.. షుగర్ లెవల్స్ 70 mg/dL (3.9 mmol/L) కంటే తక్కువగా ఉంటే, మరొక 15 గ్రాముల ఫాస్ట్ యాక్టింగ్ కార్బోహైడ్రేట్ ఆహార తీసుకుని రక్తంలో గ్లూకోజ్ స్థాయిని మళ్లీ చెక్ చేసుకోండి. రక్తంలో చక్కెర స్థాయి 70 mg/dL చేరే వరకు.. ఇది రిపీట్ చేయండి.

ఈ జాగ్రత్తలు తీసుకోండి..

కొన్ని ప్రత్యేక సందర్భాల్లో, ప్రథమ చికిత్స తర్వాత కూడా డాక్టర్‌ను సంప్రదించాలి. 15-15 రూల్‌ను మూడు సార్లు ప్రయత్నించినా రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణ స్థితికి రాకపోతే.. వెంటనే డాక్టర్ దగ్గరకు వెళ్లాలి. మీ లక్షణాలు అధ్వాన్నంగా ఉంటే.. అలస్యం చేయకుండా డాక్టర్‌కు కాల్ చేసి.. మెడికేషన్ తీసుకోవడం మంచిది. హైపోగ్లైసీమియా నివారించడానికి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. మీ మందులను సమయానికి తీసుకోండి.

## రాష్ట్రపతి మెడల్‌ను అందుకున్న సత్యనారాయణ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను కేంద్ర కారాగారం విశాఖపట్నంలో హెడ్ వార్డర్‌గా విధులు నిర్వహిస్తున్న సంపతిరావు సత్యనారాయణ(1995 బ్యాచ్)కు రాష్ట్రపతి మెడల్ ను రాష్ట్ర జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ అఫ్ ప్రెజెన్స్ శ్రీయుత మహమ్మద్ హసన్ రెజా గణతంత్ర వేడుకలు దినోత్సవ సందర్భంగా మంగళగిరిలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ వార్డర్ సంపతిరావు సత్యనారాయణ మాట్లాడుతూ నా 28 సంవత్సరాల విధి నిర్వహణకు కుటుంబ సభ్యులు మా అక్క బావల యొక్క సహకారం ఎంతో ఉందని తెలిపారు. నా యొక్క ఉద్యోగ నిర్వహణను గుర్తించి ప్రోత్సహించిన కేంద్రకారాగారం పర్యవేక్షణ అధికారి ఎస్ రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు.

# మా కొడుకుని ఇంటికి క్షేమంగాచేర్చండి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లో జరిగిన సంఘటన ఆలస్యం గా వెలుగు లోకి వచ్చింది. వివరాలు లోకి వెళితే గ్రామం కీ చెందిన రాయి సుబ్రహ్మణ్యం 30 అనే వ్యక్తి చిన్న చిన్న పనులు చేసుకుంటూ కుటుంబన్ని పోషిస్తున్నాడు. సుబ్రహ్మణ్యం కీ తల్లిదండ్రి ఉన్నారు, భార్య ఇద్దరు చిన్న పిల్లలు కూడా ఉన్నారు. అయితే ఇదే గ్రామం కీ చెందిన ఇసర్ వెన్ యజమాని గట్టా శ్రీను తో కలిసి డిసెంబర్ 29 న క్లినర్ గా పనిచేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు.యానాం లో గాజువాక ప్రాంతం గంట్యాడ కు చెందిన శంకర్ అనే మరొక వెన్ యజమాని తో కలిపి రెండు వాహనాలు తో యానాం నుండి అస్సాం రాష్టం కీ పైపులు లోడుతో వెళ్లారు. తిరిగి బయలుదేరాటానికి వెంటనే లోడ్ దొరకని కారణ%శి% వల్ల జనవరి 7,8 తేదీలు అక్కడే ఉండిపోయారు.8 తారీకు రాత్రి ఒక్కసారిగా సుబ్రహ్మణ్యం అదృశ్యం అయ్యాడు.అప్పటి వరకు శ్రీను, శంకర్లతో కలసి ఉన్న సుబ్రహ్మణ్యం అదృశ్యం కావడం తో రెండు రోజులు అక్కడ వెతికి ఆచూకీ దొరకపోవడం వల్ల ఇంటికి వచ్చేసారు. జనవరి 15తారీకు వరకు కూడా సుబ్రహ్మణ్యం ఇంటికి సమాచారం అందజేయలేదు.16 తారీకు సమాచారం అందజేయగా కుటుంబ సభ్యులు జనవరి 17 తారీకు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. కొత్తకోట ఎస్ఐ విభూషణ రావు కేస్ నమోదు చేసి విచారణ చేపట్టారు. డ్రైవర్ శ్రీను ని మరొక మారు కలకత్తా వెళ్లి సుబ్రహ్మణ్యం ని ఆచూకీ తెలుసుకోనిరావాలి అని పంపారు. సుబ్రహ్మణ్యం పనికి తీసుకువెళ్లిన శ్రీను నిర్లక్ష్య%శి% సమాధానం చెబుతున్నాడని తల్లిదండ్రులు, భార్య కళ్యాణి ఆరోపించారు. ఈ 8వ తారీఖున అదృశ్యమైతే 16వ తారీకు సమాచారం ఇచ్చాడని అనుమానం వ్యకం చేశారు. పోలీస్ శాఖ ప్రభుత్వ%శి% చొరవ చూపి తమ కుమారుని ఆచూకీ తెలుసుకోవాలని తమ కుమారుని క్షేమంగా ఇంటికి చేర్చాలని తల్లిదండ్రులు రాయి రమణ,రాజు, భార్య కళ్యాణి కోరారు.

## ఉపాధ్యాయుని పివిఎం నాగజ్యోతి కీ నింజాస్ అకాడమీ తరపున ఘన సన్మానం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం రావికమతం మండలం మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం కీ చెందిన ప్రధానోపాధ్యాయుని పివిఎం నాగజ్యోతి కు ఈరోజు యువ క్రీడాకారులను తయారు చేస్తున్న నర్సీ నింజాస్ అకాడమీ(నర్సీపట్నం) లో ఒక డైరెక్టర్ గా ఉంటూ ఎంతోమంది పేద ,మధ్యతరగతి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువ క్రీడాకారులను తయారు చేస్తూ వస్తున్న నింజాస్ అకాడమీలో లో కీలక పాత్ర పోషిస్తు ఇటీవల డైరెక్ట్ రేట్ అఫ్ ఎడ్యుకేషనల్ స్పోర్ట్స్ & జి ఎస్ సి టి ఆఫ్ ఢిల్లీ వారు నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2022-23 పాల్గొని లో పవర్ లిఫ్టింగ్ విభాగంలో పాల్గొని TOP-10 లో నిలిచి, ప్రసంశాపత్రం అందుకోవడం జరిగింది.

ఇందుకుగాను నర్సీపట్నం నింజాస్ అకాడమీ వారు నాగజ్యోతి కీ ఘన సన్మానం చేయడం జరిగింది. డైరెక్టర్స్ మరియు నింజాస్ అకాడమీలో వివిధ క్రీడాంశాలలో (బాక్సింగ్, కరాటే, కుంగ్-ఫు టైక్వాండో) శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల పీడీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యి విజయవంతం చేశారు.

## సాక్షం ఆధ్వర్యంలో దివ్యాంగుల సమ్మేళనం





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆత్మ న్యూన్యత భావనను విడనాడలని కె.నాగరాజు , రీజినల్ డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, విశాఖపట్నం దివ్యాంగుల సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిధి పాల్గొని ప్రసంగించారు. సాక్షం ఆధ్యర్యంలో బివికె కళాశాల సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు సేవ చేసే సంస్థల ప్రెసిడెంట్‌లను సత్కరించారు. ఒమ్మి రామరాజు ప్రెసిడెంట్, ఆరిలోవ దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాక్షం ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## బోన్ మేరో వ్యాధిగ్రస్తుడు కీ 3లక్షలు సహాయం చేసిన ఉపాధ్యాయ సంఘం నాయకులు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో గల మేజర్ పంచాయతీ కొత్తకోట లో నివాసం ఉంటున్నా గ్రెడ్డి నీరజ్ కు ఆరోగ్యం పరిస్థితి బాగోక హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో వైద్యులు పరీక్షించగా బోన్ మెరో తో బాధ పడుతున్ననట్లు వైద్యులు వెల్లడించారు. ఈ బోన్ మేరో ట్రాన్స్ ప్లాంటేషన్ కు సుమారు 30 లక్షలు రూపాయలు వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.ఈ విషయం పై స్థానిక ఉపాధ్యాయులు స్పందించి రావికమతం మండలంలో గల ఉపాధ్యాయుల సమూహాలు కీ ఈ సమాచారం కీఅందించగా రావికమతం మండలంలో వివిధ పాఠశాల కు చెందిన ఉపాధ్యాయులు మరియు గతంలో పని చేసి వేరే ప్రాంతంకీ బదిలీ అయిన ఉపాధ్యాయులు మొత్తం ముకుమ్మడి గా మూడు లక్షలు రూపాయలు పై చిలుకు సేకరించి ఈరోజు నిరజ్ తల్లి పెద్దమ్మలు కు ఉపాధ్యాయ సంఘం నాయకులు జిపిఎస్ నాయుడు, గ్రెడ్డి రాంబాబు, జి కన్నయ్య దొర, వీర ప్రకాష్, ఎర్ర శివ, గంగాధర్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో జాతిపిత మహాత్మా గాంధీ 75వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.

తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పార్లమెంటు బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్మోహన్ దొడ్డి జగదీష్ బోడి వెంకట్రావు మల్ల గణేష్ ఆకుల నానాజీ బుద్ధ భువనేశ్వరరావు పెంటకోట రవణ బత్తుల శ్రీనివాసరావు చదరం శివ బుద్ధ మహాలక్ష్మి నాయుడు బుద్ధ విశ్వనాదం విల్లూరి సత్తిబాబు అండిబోయిన శేషు బుద్ధ లక్ష్మి అప్పారావు బిజె కిషోర్ సారిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి పలక రవి, కమిటీ కార్యదర్శి శకుంతల,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు కీ అంకురార్పణ



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో గల చీమలపాడు పంచాయతీ కళ్యాణలోవ ప్రాంతం లో వెంచేసి ఉన్న శ్రీ కల్యాణ పోతురాజు బాబు, పెద్దింటమ్మ వార్ల మహాశివరాత్రి ఉత్సవాలు కీ ఈరోజు ఆలయ ప్రాంగణం లో ఉత్సవ రాట వేసి కార్యక్రమలు కీ అంకురార్పణ చేశారు. ఫిబ్రవరి 18,19,20 తేదీల్లో మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు తెలిపారు. ఈ మహా శివరాత్రి కీ పలు జిల్లాలు నుండి లక్షలు లో భక్తులు వస్తుంటారు.అలాగే ఆర్టీసీ వారు సుమారు 75 బస్ సర్వీస్ లు నడపనున్నారు. ఈ అంకురార్పణ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ పోతురాజు (చంటి ), సర్పంచ్ గంగరాజు, ఎంపీటీసీ చిన్నమలు, ఈఓ మురళి కృష్ణ, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు కార్యక్రమం పాల్గొన్నారు.

## తారకరత్న ఆరోగ్య వంతులు కావాలని సంతోషమాతకు తెదేపా పూజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నందమూరి తారకరత్న బెంగళూరు హృదయాలయంలో డాక్టర్ల పర్యవేక్షణలో అత్యంత మెరుగైన వైద్యం జరుగుతున్న సందర్భంగా ఆయన త్వరగా ఆరోగ్య వంతులు కావాలని స్థానిక గవరపాలెం సంతోషిమాత దేవాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 81 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు తారకరత్న ఆరోగ్యవంతంగా తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే విధంగా శ్రీ సంతోషిమాత ఆశీర్వాదంతో అర్చక స్వామి కామేశ్వరరావు పంతులు ప్రత్యేక ఆరోగ్య పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ పీలా రమణారావు పిల్లా శ్యామ్ దొడ్డి శ్రీనివాసరావు మల్ల జగదీశ్వరరావు అల్ల గోవిందా పెతకంశెట్టి కుమార్ రాజా పిలా సూరిబాబు కాండ్రేగుల నూకేశ్వరి బొడ్డేడ భవాని దాక్షారపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీకి ఘన నివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్ర గణ్యులు, మన దేశ జాతిపిత అయిన శ్రీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వారి వర్ధంతి సందర్భంగా, విశాఖపట్నం నగరపాలక సంస్థ గౌరవ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ పి. రాజాబాబు... జివిఎంసి అధికారులతో కలిసి తేది.30-01- 2023న సోమవారం నాడు జివిఎంసి ప్రధాన కార్యాలయం సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘణ నివాళులర్పించారు. అనంతరం నగర్ మేయర్ మాట్లాడుతూ 1948 జనవరి 30వ తేదీ నాడు మహాత్మా గాంధీ గారు దేహం విడిచినందున మన భారతదేశానికి ఒక దురదృష్టకరమైన రోజు అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్య సాధనకు ఎనలేని కృషి చేసిన మహాత్ములు, బాపూజీ, మన దేశ ప్రజలందరూ మహాత్మా గాంధీని జాతిపితగా పిలుచుకుంటూ గౌరవించుకోవడం జరుగుతుందన్నారు. సత్యం, అహింస వారు నమ్మే సిద్ధాంతం మూలాలు అన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం అయిన ఆయుధమన్నారు. మురికి వాడలను శుభ్రం చేసి అన్ని మతాలు, కులాలు ఒకటే అని చాటి చెప్పిన గాంధీ గారు మహాత్ములయ్యారన్నారు. సత్యశోధన పేరుతో సేవలు చేసిన చిరస్మరణీయులు, రాజనీతిజ్ఞులు మన జాతిపిత అని తెలిపారు. మహాత్మా గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని మనమందరం సత్య మార్గంలో అడుగులు వేయాలని మేయర్ అన్నారు.

అనంతరం కమిషనర్ పి. రాజబాబు మాట్లాడుతూ... ఈ దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించి, ఈ దేశ ప్రజలందరం ఇప్పటివరకు సురక్షితంగా, ఆనందంగా జీవిస్తున్నామంటే అందుకు మూలం మన జాతిపిత బాపూజీ చూపిన సత్యమార్గమేనని మనం గుర్తుంచుకోవాలన్నారు. ఆనాడు వారు చేసిన త్యాగఫలమే ... భారత దేశ ప్రజల జీవన మనుగడకు, శాంతి సామరస్యానికి నిదర్శనం అన్నారు. ఈ రోజు గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహాత్ముని ఆత్మకు శాంతి చేకూరాలని మనమందరము ఘన నివాళులర్పించాలని కమిషనర్ తెలిపారు. అనంతరం జివిఎంసి డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరు సతీష్ మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించి, గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజు, అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ వి. సన్యాసిరావు, సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్లు వై. కృష్ణారావు, వేణుగోపాల్ రావు, శ్యాంసన్ రాజు, కెవియన్ రవి, గోవిందరావు, ఎగ్జామినేర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, పట్టణ ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్, జెడి(అమృత్) డి. విజయభారతి, ఎఫ్ఎ%ఁ%ఏఓ మల్లికాంబ, డిడి(హార్టికల్చర్) యం. దామోదర్ రావు, డిపిఓ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.



# మూడవ విడత "జగనన్న చేదోడు " లబ్ది సాయం విడుదల చేసిన ముఖ్యమంత్రి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న చేదోడు పథకం ద్వారా 2022-23 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా లబ్దిదారులకు వరుసగా మూడవ విడత నగదు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా ,వినుకొండ నుండి ప్రారంభించారు. జగనన్న చేదోడు మూడవ విడత ఆర్థిక సహాయం క్రింద అర్హులైన రజక, నాయీబ్రహ్మణ, దర్జీలకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కరికీ రూ.10,000 చొప్పున మొత్తం 3,30,145 మంది లబ్దిదారులకు గాను రూ. 330.15 కోట్లు నగదు నేరుగా లబ్దిదారుల ఖాతాలలో మీట నొక్కి జమ చేశారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మట్లాడుతూ సొంత దుకాణం కలిగిన కుల వృత్తులవారు వృత్తిలో స్థిరపడేందుకు అవసరమైన పెట్టుబడి అందించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. అధిక వడ్డీలకు బయటి వ్యక్తులు, సంస్థలపై ఆధారపడుతున్నారని, వారు ఇబ్బందులను అధిగమించి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్న ఏకైక లక్ష్యంతో సంవత్సరానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

విశాఖపట్నం జిల్లాకు సంబంధించి జగనన్న చేదోడు పథకం కింద 6483 దర్జీలకు, 1967 నాయీబ్రాహ్మణులకు, 7355 రజకులలకు కలిపి మ్నొత్తం రూ.15.80 కోట్లు లబ్ధి చేకూరింది. కాగా జగనన్న చేదోడు లబ్ది విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వి.సి హాలులో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో లబ్దిదారులకు మంజూరైన రూ. 15,80,50,000 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ప్రజా ప్రతినిధులుతో కలిసి లబ్దిదారులకు అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బీసీ కార్పొరేషన్ ఆర్.ప్రసాద్, గ్రామ ,వార్డు సచివాలయాలు జిల్లా ఇంచార్జి అధికారి పూర్ణిమ దేవి, యుసిడి పి డి నాయుడు ,రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఇ.యువశ్రీ , నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వి. నూకరాజు , నాయీ బ్రాహ్మణ సిటి ప్రెసిడెంట్ సుబ్బారావు , వర్కింగ్ ప్రెసిడెంట్ త్రినాథ్ ఇతర అధికారులు, పలువురు లబ్దిదారులు ,మహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన శాఖా మంత్రి వర్యులు పీడిక రాజన్న దొర తో టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ పూర్తి లబ్ధిదారులకు గృహాల అందజేత పై సంభాషణ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** టిడ్కో గృహాలను వెంటనే అందజేస్తామని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు పీడిక రాజన్నదొర తో ఏ.పి.టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్సాంబాశించారు.అధికారిక పర్యటనలో భాగముగా మార్చ్ 2023 నాటికి లక్షా యాభై వేలు టిడ్కో గృహాలను లబ్ధిదారులు కు అందించాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలనే దిశగా సాలూరు లో ఏ.పి.టిడ్కో గృహ సముదాయాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలిన.పై కార్యక్రమములో భాగముగా అంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,రాష్ట్ర గిరిజన శాఖా మాత్యులు సాలూరు నియోజక వర్గ శాసన సభ్యులు .పీడిక రాజన్న దొర , మర్యాదపూర్వకంగా కలిసి నిర్మాణంలో ఉన్నటువంటి గృహ సముదాయాల ప్రగతిని మరియు త్వరలో చేయబోయే ప్రారంభోత్సవ ఏర్పాట్ల గురుంచి సవివరముగా వివరిస్తూ మంత్రివర్యులు వారిని పుష్ప గుచ్చం దుస్సాలువాతో ఘనముగా సత్కరించడం జరిగింది. సాలూరు మున్సిపాలిటీ లలో 1248 గృహాలు ప్రారంభోత్సవమునకు అందించే దిశగా నిర్మాణం జరుగుతున్నట్టువంటి పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.సాలూరులో గుమడాం వద్ద నిర్మాణం జరుగుతున్నటువంటి 1280 టిడ్కో ఇళ్లకు సంబందించి (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతిని సంభందిత ఇంజనీరింగ్ అధికారులుకాంట్రాక్టింగ్ ఏజెన్సీ (వి.ఎస్.సి అండ్ శింఘన్) సిబ్బందితో కలిసి పర్యటించి తదుపరి వారితో సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చ్ నెలలోగా ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు మరియు ఏజేన్సీ సిబ్బందికి తెలియజేయటం జరిగింది.ఇప్పటికే రాష్టంలో గత మూడు నెలల్లో ఇప్పటికే ఏభై వేలు గృహాలు అందించడం జరిగింది తదుపరి ఈ ఫిబ్రవరి మార్చ్ 23 నెలల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఒక లక్షా యాభై వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమములో భాగముగా చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి పి ) ఇన్ఫ్రాస్ట్రక్చర్ ( రోడ్లు మంచినీటి డ్రైనేజీ ఎలక్ట్రికల్ ) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్ధిదారులుకు అందించాలని అధికారులుకు ఆదేశించడమైనది.అదే విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో మెప్మా డిపార్ట్మెంట్ అధికారులుటిడ్కో అధికారులు కలిసి సమన్వయముతో పనిచేయాలని సూచించడం జరిగింది.పైన తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ నరసింహ మూర్తి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ జ్యోతి డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బాలకృష్ణ సి.ఎల్.టి.సి మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించి కాలుష్య నియంత్రనకు సహకరించండి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించి వారంలో ఒక్కరోజు కాలుష్య నియంత్రణకు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా జీవీఎంసీ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోనికి ఎటువంటి వాహనాలకు అనుమతి లేనందున తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా అయిన ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ప్రధాన కార్యాలయం వద్ద ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం స్పందన తో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహించి తిరిగి బస్సులో తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో విపరీతంగా కాలుష్యం పెరిగిపోతుందని, కాలుష్య నియంత్రణ కొరకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, నగర ప్రజలు, వివిధ వ్యాపార సంస్థలు, విద్యా సంస్థల యాజమాన్యం వారి పరిధిలో ఉన్న ఉద్యోగులకు వారంలో ఒక్క రోజు ప్రజా రవాణాలను ఉపయోగించేలా చర్యలు చేపట్టాలని, అలాగే ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల , రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలుష్య నియంత్రణ కొరకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామ నిరుద్యోగ యువత ఉపాధే నా లక్ష్యం

## ఎంపీటీసీ ఆనందరెడ్డి



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** 'గ్రాసిం కెమికల్ సంస్థపై పోరాటం తప్పదు!'అని బలభద్రపురం గ్రామ వైసీపీఅధ్యక్షుడు నల్లమిల్లి వెంకటరెడ్డి పేరుతో వెలువడ్డ పత్రికా ప్రకటన తన ఆలోచనలు,అభిప్రాయం మేరకే వెలువడిందని, అందులో అధ్యక్షునితో సహా ఎవరి ప్రమేయం లేదని ఎంపీటీసీ ఆనందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అయితే ఒక పార్టి సభ్యుడిగా పార్టీ క్రమశిక్షణ మేరకే, గ్రామఅధ్యక్షుని పేరుతో ఆ ప్రకటనను జారిచేసి, విషయాన్ని వెనువెంటనే అతనికి కూడా తెలపటం జరిగిందని ఆనందరెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.కాగా గ్రామపార్టి అధ్యక్షునికి తన మూలంగా ఇబ్బంది కరపరిస్థితులు తలెత్తకూడదన్న ఉద్దేశ్యంతో ఈ వివరణ ఇస్తున్నట్లు ఎంపీటీసీ తెలిపారు.స్థానిక పరిస్థితులను, కెమికల్ సంస్థ ప్రభావాన్ని భేరీజువేసుకుని, ఒక ప్రజాప్రతినిధిగా ప్రజాశ్రేయస్సే ప్రధమప్రాధాన్యంగా భావించి తాను ఇచ్చిన ఆ ప్రకటనలోని ప్రతీ అక్షరానికి ఇప్పటికీ తాను కట్టుబడి ఉన్నానని ఆనందరెడ్డి ప్రకటించారు.

తననెన్నుకున్న గ్రామప్రజల ప్రయోజనాలు, ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉన్న గ్రామ యువత ఉపాధి ప్రయత్నల కంటే, తనకెవరూ ఎక్కువ కాదని ఆనందరెడ్డి తెలిపారు.ఈ విషయంలో భవిష్యత్ లో తన కారణంగా ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలుగకూడదన్న ఉద్దేశ్యంతో మూడు, నాలుగు రోజుల్లో పత్రికా సమావేశాన్ని నిర్వహించి, ఒక ముఖ్యమైన నిర్ణయాన్ని ప్రకటించేందుకు కూడా సమాయత్తమవుతున్నట్లు ఆనందరెడ్డి స్పష్టం చేశారు.

# ఆధ్యాత్మికంగా "బల్లల పండుగ"



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి 82 వ వార్డు నర్సింగరావుపేట రజక వీధిలో శ్రీ లక్ష్మీ గణపతి రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం బల్లల పండుగ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు పాల్గొని, పూజలు చేసి పండుగను ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత జానకిరామరాజుని సంఘ ప్రతినిధులు, స్థానికులు సత్కరించారు. రజకులకు సహకరిస్తూ, వారి సంక్షేమాన్ని కృషి చేస్తున్నందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పి కొండబాబు, ఎస్ వెంకటరావు, పీ నూక రాజు, డీ నూకరాజు, కే నాగేశ్వరరావు, కె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# 3 కిలోమీటర్లు నడిచి కొండ ఎక్కి గిరిజనులు బాధ తెలుసుకున్న పివిఎస్ఎన్ రాజు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చలిసింగం గ్రామం ని జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు సందర్శించారు. ఆదివారం తన అనుచరులు తో కలిసి 3కిలోమీటర్లు నడిచి చలిసింగం గ్రామం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన తర్వాత కూడా వైద్యం అందక గిరిజనులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర బాధాకరం,రహదారి సౌకర్యం,మంచినీటి సౌకర్యం కల్పించాలని జనసేన పార్టీ డిమాండ్ చేసింది.

ఈ మధ్యకాలంలో మరణించిన ఇద్దరు యువకులకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు రాజు,చలిసింగం గ్రామం కొండపై ఉంటూ సుమారు 500 మంది ప్రజలు నివసిస్తున్నారు. దశాబ్దాలుగా వారికి రహదారి సౌకర్యం లేక మూడు కిలోమీటర్ల కొండ దిగి నడిచి వెళ్లి రావడం వలన మహిళలు విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవడం, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇంకా ఇటువంటి పరిస్థితి ఉండడం తీవ్రమైన బాధాకరమని ఈ పరిస్థితుల్లో సరైన సమయంలో వైద్య సదుపాయం అందక అనేకమంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు.వ్యక్తిగతంగా ఇప్పటికి నాలుగు సార్లు సదర ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. ఈరోజు మరొక మారు సుమారు మూడు కిలోమీటర్ల దూరం కొండ పైకి నడిచి సదరు గ్రామాన్ని సందర్శించడం జరిగింది. . తదుపరి గ్రామమంతా తిరిగి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారందరితో సమావేశమయ్యారు. ఈ గ్రామానికి రహదారిని సత్వరమే నిర్మించాలని డిమాండ్ చేస్తూ తొందరలోనే జిల్లా కలెక్టర్ కు,ఉప ముఖ్యమంత్రికీ,ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ని కలవడం జరుగుతుందని వారికి తెలియజేసారు.అలాగే వారికి రక్షిత మంచినీటి కోసం సుమారు నాలుగు సంవత్సరాల కిందట కొండ దిగువ నుండి నిర్మించిన పైప్ లైన్ నిరుపయోగంగా ఉండటం వలన దానిని కూడా ఉపయోగంలోకి తీసుకొని రావడానికి అధికారులను కలుస్తాం అని ఈ ప్రాంత గిరిజనులు వైద్య సదుపాయం కోసం వేలకొలది రూపాయలను అప్పులు చేసి ఖర్చు పెడుతూ తీవ్ర ఇక్కట్లకు గురికావడం కలచివేసి రాజన్న ఫౌండేషన్ ద్వారా కొత్తకోట గ్రామంలో ఉన్న ఒక హాస్పిటల్లో వారికి నిరంతరం ఉచితంగా వైద్యం అందించుటకు ఏర్పాటు చేస్తానని దానికి తగిన ఏర్పాట్లుగాను ఫౌండేషన్ సభ్యులకు తగు సూచనలు ఇచ్చుట జరిగింది. ఈ క్రమంలో వారికి హెల్త్ కార్డులను ఇచ్చి ఎప్పటికప్పుడు వారికి అవసరమైన వైద్య సహాయంతో పాటు అవసరమగు టెస్టులు కూడా ఉచితంగా ఫౌండేషన్ ద్వారా చేయిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది.ఇది 10 రోజులలో అమల్లోకి తీసుకువస్తావని వారికి తెలియజేసీ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ,ఇక్కడ స్థానికంగా ఉన్న నాయకులు అందరం గిరిజనులకు ఎల్లప్పుడూ అండగా భరోసాగా ఉంటామని ఎస్టీ సబ్ ప్లాన్ సక్రమంగా అమలు చేస్తే ఈ కష్టాలు వారికి వచ్చి ఉండేవి కావని తెలియజేస్తూ పవన్ కళ్యాణ్ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తున్న కృషిని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వంజరి సత్యనారాయణ, రావికమతం మండల పార్టీ అధ్యక్షులు శ్రీ మైచర్ల నాయుడు సీనియర్ నాయకులు దాసరి చిన్నబ్బాయి చింతల కిషోర్ కోన రమణ పరవాడ దొరబాబు బలిజ సన్యాసిరావు స్థానిక జనసేన పార్టీ నాయకులు అప్పారావు రమేష్ శంకర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.




SRI SANKARAMATHAM, VISAKHAPATNAM.

INVITATION

Srirasthu Subhamasthu Avignamasthu

Sri Chandra Mouleeswaraya Namaha

JAYA JAYA SANKARA HARA HARA SANKARA

Sri Sankara Bhagavat Paadaachaarya Paramparaagata Moolamnaaya Sarvagnyapeetha

Sri Kanchi kamakoti Pithadheeswarulu Jagadguru Sri Sankaracharya of Kanchipuram

Sri Sri Sri Sankara Vijayendra Sarswathi Maha Swami Varu

Has been camping at Visakhapatnam being part of Dharma Vijaya Yatra

and has been blessing the devout.

On the occassion of His Holiness completing Visakhapatnam Yatra

citizens of Visakhapatnam are gratefully organizing

POURA ABHIVANDANA SABHA

at

AU CONVENTION CENTER,Beach Road,

from 5.00 PM onwards on Tuesday, 21-02-2023

We earnestly request the countless devotees with there family and friends

to take part in this auspicious function and be blessed by Sri Swami Varu

Your's in Devotional Service

Sri Sankara Matham.

CONTACT PHONE NUMBERS

98480 90255 | 98482 65155 | 91330 74370 | 98496 45932


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488